తెలుగు

# బాలభారతి

నాలుగవ తరగతి



# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్తత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

విద్యావిభాగపు మంజూరు క్రమసంఖ్య : ప్రాశిసం/2014-15/6455/మంజూరు-D-505/2439/తేది: 24-04-2014



## తెలుగు

# బాలభారతి

## నాలుగవ తరగతి

**మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు**

**పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.**

JJ1NZP

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA App నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన–అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య–శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : 2014
పునర్ముద్రణ : 2022

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును గాని ఉటంకించుట లేదా పునర్ముద్రించుట చేయరాదు.

**సంపాదక మండలి :**
**శ్రీమతి భమిడిపాటి శారద**- అధ్యక్షులు
**శ్రీమతి టి. సుశీల**- సభ్యులు
**శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ**- సభ్యులు
**శ్రీమతి కె. అనూరాధ**- సభ్యులు
**శ్రీ. భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి**- సభ్యులు
**డా॥ శ్రీమతి తులసీభారత్,** సభ్య కార్యదర్శి

**ప్రధాన సంయోజకులు:**
**డా॥ శ్రీమతి తులసీభారత్,**
విశేషాధికారిణి- తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

**ప్రకాశకులు :**
**శ్రీ. వివేక్ ఉత్తం గోసావి**- నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, ప్రభాదేవి,
ముంబయి-25.

**నిర్మితి :**
శ్రీ. సచ్చితానంద అఫ్లే- ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ. సచిన్ మెహతా- నిర్మితి అధికారి
శ్రీ. నితిన్ వాణి- నిర్మితి సహాయకులు

**ముఖచిత్రము :**
శ్రీ సుహాస్ జగ్‌తాప్

**చిత్రములు :**
**శ్రీ. ప్రమోద్ విజయ్ పాటిల్**

**అక్షరకూర్పు :**
క్వింటెక్స్, ముంబయి

**కాగితము :**
70 జి.యస్.ఎమ్ క్రీమ్‌వోవ్

**ముద్రణాదేశము :**
N/PB/2019-20/1,000

**ముద్రణ :**
M/S. SIDDHIVINAYAK PRINTMAIL, RAIGAD

# ప్రస్తావన

'బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009' మరియు 'జాతీయ విద్యాప్రణాళిక చట్రం- 2005' దృష్టియందుంచుకొని మహారాష్ట్ర రాష్ట్రంలో 'ప్రాథమిక విద్యాప్రణాళిక-2012' తయారు చేయబడినది. ఈ ప్రభుత్వామోదిత విద్యాపాఠ్యప్రణాళిక ప్రకారం పాఠ్యపుస్తక సంస్థ ఒకటి నుండి ఎనిమిది తరగతుల నూతన తెలుగు బాలభారతి సంపుటిని 2013-14 విద్యా సంవత్సరం నుండి అంచెలంచెలుగా ప్రచురించుచున్నది. ఈ సంపుటిలోని నాలుగవ తరగతి బాలభారతి పాఠ్యపుస్తకమును మీకు అందించుచున్నందులకు మాకు మిక్కిలి ఆనందముగానున్నది.

ఈ తరగతిలో విద్యార్థులు భాషాకౌశల్యాలలో నిపుణతను సాధించుటతోబాటు జాతీయ లక్ష్యాలు, విలువలు, జీవన కౌశల్యాలను మరింత అవగాహన చేసుకొనవలసి యున్నది. ఇందులకు అనుగుణంగా పాఠ్యపుస్తకంలోని అంశాల ఎంపిక జరిగినది.

అధ్యయన అధ్యాపనలకు సహాయకారిగా వైవిధ్యభరితమైన అభ్యాసాలు ఇవ్వబడినవి. పిల్లలలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి వారే స్వయంగా కొన్ని కథలు, సంభాషణలు, కవితలు రాయడానికి, చిత్రాలను గీయడానికి అనువైన అభ్యాసాలు కూడా కూర్చబడినవి. పఠనాభిలాషను పెంపొందించుటకు అదనపు పఠనానికై కొన్ని పుటలు కేటాయించబడినవి. భాషానియమాలను తెలుసుకొని అనుసరించేందుకు వీలుగా 'భాషను తెలుసుకొందాం' అనే శీర్షికతో అభ్యాసాలు ఇవ్వబడినవి.

విద్యార్థులు పరస్పర సహకారంతో పనులు చేయడానికి వీలుగా జట్టుపని, కృత్యాలు అట్లే ఆత్మవిశ్వాసంతో వైయక్తికంగా చేసేందుకు వీలుగా కొన్ని కృత్యాలు ఇవ్వబడినవి. పుస్తకం నాలుగు రంగుల చిత్రాలతో ఆకర్షణీయంగా, మనోరంజకంగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తగిన విధంగా రూపొందించబడింది.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మార్గదర్శకంగా **'ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఒక మాట'** శీర్షికలో పాఠ్యపుస్తక రూపకల్పనా భూమిక వివరింపబడినది. పాఠ్యపుస్తకంలో ఆవశ్యకమైన సూచనలు ఆయాపుటలపై ఇవ్వబడినవి. తరగతిలో అధ్యయన-అధ్యాపన ప్రక్రియలో ఈ సూచనలు ఉపయోగపడతాయని ఆశిస్తున్నాము.

సంస్థ యొక్క తెలుగు భాషా సమితి మరియు చిత్రకారుల నిర్విరామ కృషి ఫలితమే ఈ పాఠ్యపుస్తకం. ఈ పుస్తకం దోషరహితంగాను, ప్రామాణికంగాను ఉండుట కొరకు మహారాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ఉపాధ్యాయులు, విషయనిపుణులు, విద్యానిపుణులచేత సమీక్షింపబడినది. సమీక్షకుల సూచనలు, అభిప్రాయాలను పరిశీలించి తెలుగు భాషా సమితి ఈ పుస్తకానికి తుది స్వరూపాన్నిచ్చినది.

తెలుగు భాషాసమితికి, సమీక్షకులకు, విషయనిపుణులకు, చిత్రకారులకు, పాఠ్యపుస్తక సంస్థ తరపున మనఃపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఈ పుస్తకాన్ని సాదరంగా స్వాగతిస్తారని ఆశిస్తున్నాము.

(చం. రా. బోర్‌కర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-4

స్థలం : పుణె
తేదీ : 27-03-2014

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు

సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,

భావము, భావప్రకటన, విశ్వాసము,

ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,

అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**

చేకూర్చుటకు; మరియు వారందరిలో

వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,

అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,

పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,

ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ, ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

## 4వ తరగతి – తెలుగు అధ్యయన ఫలితాలు

| అధ్యయన – ఆధ్యాపన ప్రక్రియ | అధ్యయన ఫలితాలు |
|---|---|
| **విద్యార్థులందరికి (విభిన్నంగా సమర్థులైన విద్యార్థులతో సహా) వ్యక్తిగతంగా, సామూహికంగా, పనిచేయుటకు అవకాశం మరియు ప్రోత్సాహం కల్పించాలి, ఎందుకనగా వారికి–**<br>• వివిధ విషయాలు, పరిస్థితులు, సంఘటనలు, అనుభవాలు, కథలు, కవితలు మొదలగు వాటిని తమదైన శైలిలో మరియు తమ భాషలో చెప్పుటకు/ప్రశ్నించుటకు అలాగే అందులో వాటివి జోడించుటకు అవకాశం కల్పించాలి.<br>• పఠనమిద్దె గ్రంథాలయంలో పిల్లలకు వారిస్థాయిని బట్టి మనోరంజకమైన సాహిత్యం ఉదా – బాలసాహిత్యం, బాల పత్రికలు, పోస్టర్లు, ఆడియో–వీడియో సాహిత్యాలు అందుబాటులో ఉంచాలి.<br>• వివిధ రకాలైన కథలు, కవితలు, పోస్టర్లు మొదలగునవి చదివి తెలుసుకొనుట, తెలియపరుచుట, వాటిపై తమ ప్రతి స్పందనలు తెలుపుట, చర్చించుట, ప్రశ్నలు అడుగుటకు అవకాశమిచ్చుట.<br>• విభిన్న ఉద్దేశాలను దృష్టియందుంచుకొని అధ్యయనంలోని వివిధ పరిమాణాలకు తరగతిలో ఉచిత స్థానం కల్పించుటకు అవకాశం ఉండాలి. ఉదా: ఏదేని సంఘటన లేదా పాత్రలకు సంబంధించి తమ ప్రతిస్పందన, అభిప్రాయం, తార్కికం తెలుపుట, విశ్లేషించుట మొదలగునవి.<br>• కథలు, కవితలు మొదలగునవి ప్రకాశ పఠనం చేయుట, వినుట, చూచుట, చదివిన విషయాలు తమ భాషలో చెప్పుట మరియు రాయుటకు (భాష/సాంకేతిక రూపంలో) అవకాశం మరియు ప్రోత్సాహం కల్పించాలి.<br>• అవసరాన్ని బట్టి మరియు సందర్భానుసారం తమ భాషను అర్థం చేసుకొనుటకు (కొత్త పదాలు/వాక్యాలు మొదలగునవి) మరియు వాటిని ఉపయోగించుటకు అవకాశం కల్పించాలి.<br>• ఒకరికొకరు రాసిన కథలు/రచనలు వినుట, చదువుట మరియు వాటిపై తమ అభిప్రాయాన్ని తెలుపుట, అందులో తమ ఆలోచనలను జోడించి వివిధ రకాలుగా రాయుటకు అవకాశం కల్పించాలి.<br>• తమ పద్ధతిలో/సృజనాత్మక పద్ధతిలో తమ సొంత కథలను (మౌఖిక / లేఖి / సాంకేతిక రూపంలో) అభివ్యక్తీకరించుటకు స్వేచ్ఛనివ్వాలి.<br>• చుట్టు ప్రక్కల జరిగే క్రియలు/సంఘటనలు (ఉదా – మా ఇంటి కప్పుపై నుంచి సూర్యుడెందుకు కన్పించడు? ఎదురుగా నున్న చెట్టు పైగల పిచ్చుక ఎటు వెళ్ళి పోయింది? ఇటు వంటి ప్రశ్నలు అడగటం, సహోధ్యాయులతో చర్చించుటకు అవకాశం కల్పించాలి.<br>• తరగతిలోనితనమిత్రులభాషనుపరిశీలించుటకుఅవకాశంఇవ్వాలి.ఉదా– మామిడి,పోలెలు,(రొట్టెలు)చిలుకమొదలగుపదాలనుతమతమభాషలో ఏమంటారో తెలుసుకొనుటకు అవకాశం కల్పించాలి.<br>• పాఠ్యవస్తువు విషయంలో భాషలోని సూక్ష్మ భేదాలు మరియు వాటి రచన తెలుసుకొనుటకు అలాగే వాటిని ఉపయోగించుటకు అవకాశం కల్పించాలి.<br>• ఇతర విషయాలు, వృత్తులు, కళలు మొదలగు (ఉదా– గణితం, సామాన్య,సాంఘిక,నృత్యకళ,చికిత్సమొదలగునవి)వాటిలోవచ్చేపదాలు అర్థంచేసుకొనుటమరియువాటినిసందర్భానుసారంఉపయోగించుటకు అవకాశం కల్పించాలి.<br>• పాఠ్యపుస్తకాలు మరియు వాటితో సంబంధం కలిగిన ఇతర సాహిత్యాలలో వచ్చిన నైసర్గిక సామాజిక మరియు ఇతర సంవేదనశీల అంశాలను అర్థం చేసుకొనుటకు మరియు వాటిని గురించి చర్చించుటకు అవకాశం కల్పించాలి. | **పిల్లలు –**<br>04.08.01 ఇతరుల ద్వారా చెప్పబడే విషయాలు శ్రద్ధగా వింటారు. వాటిపై తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తారు, వాటిపై ప్రశ్నలు అడుగుతారు.<br>04.08.02 విన్న సాహిత్యపు రకాలలో విషయం, సంఘటనలు, చిత్రాలు, పాత్రలు, శీర్షిక మొదలగు వాటి గురించి చర్చిస్తారు. ప్రశ్నలు అడుగుతారు, తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తారు, వాటిని ఒప్పించుటకు గల కారణాలను చెబుతారు.<br>04.08.03 కథలు, కవితలు లేదా ఇతర సాహిత్య విషయాలు చెప్పునపుడు అందులో తమ సొంత ఆలోచనలను జోడిస్తారు.<br>04.08.04 తమ అభిప్రాయాన్ని తెలుపునపుడు భాషలోని వివిధ ప్రత్యేకతలను సూక్ష్మంగా ఉపయోగిస్తారు.<br>04.08.05 వివిధ రకాల సాహిత్యం (ఉదా – వార్తా పత్రికలలోని వార్తల శీర్షిక, బాలసాహిత్యం)లో వచ్చిన నైసర్గిక, సామాజిక మరియు ఇతర విషయాలను సంవేదనశీలతతో అర్థం చేసుకొని వాటిపై చర్చించుదురు.<br>04.08.06 చదివిన సాహిత్యం మరియు దైనందిన అనుభవాలు జోడిస్తూ వాటితో నిర్మాణమైన సంవేదన మరియు ఆలోచనలను మౌఖిక/ లిఖిత స్వరూపంలో వ్యక్తపరుస్తారు.<br>04.08.07 తమ పాఠ్యపుస్తకాలు కాకుండా ఇతర సాహిత్యాలను (బాలసాహిత్యం, వార్తా పత్రికలలోని ముఖ్య శీర్షికలు, హోర్డింగ్స్ మొదలగునవి) అవగాహనతో చదువుతారు.<br>04.08.08 వేర్వేరు రచనాసాహిత్యంలో వచ్చిన కొత్త పదాల అర్థాన్ని సందర్భానుగుణంగా అర్థం చేసుకొంటారు.<br>04.08.09 చదువుటలో ఉత్సాహాన్ని కల్గి వుంటారు. పఠనమూల/గ్రంథాలయంలో నుంచి తమకు నచ్చిన పుస్తకాలు స్వయంగా ఎన్ను కొని చదువుతారు.<br>04.08.10 చదివిన రచనా సాహిత్యంలోని ముఖ్యమైన విషయాలు, సంఘటనలు, చిత్రాలు, పాత్రలు, శీర్షికలు మొదలగువాటి గురించి చర్చిస్తారు, ప్రశ్నలు అడుగుతారు, తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తారు. వారి మాటలను ఒప్పిస్తారు.<br>04.08.11 స్థాయి అనుసారం విషయాలు, వృత్తులు, కళలు మొదలగు (ఉదా – గణితం, సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రం, నృత్యకళ, చికిత్స మొదలగునవి) వాటిలో ఉపయోగించే పదసముదాయాన్ని అర్థంచేసుకొంటారు.<br>04.08.12 భాషలోని వివిధ సూక్ష్మాంశాలు ఉదా– పదాల పునరావృతం, సర్వనామం, విశేషణం, లింగాలు, వచనాలు మొదలగు వాటి గురించి శ్రద్ధవహిస్తు లేఖనం చేస్తారు.<br>04.08.13 ఏదేని ఒక విషయంపై రాయునపుడు పదాల సూక్ష్మభేదాలు తెలుసుకొని, రాయునపుడు పదాలను సరియైన విధంగా ఉపయోగిస్తారు.<br>04.08.14 వివిధ పరిస్థితులు మరియు ఉద్దేశాలు (వివిధ రకాల పలకలపై తగిలించే సూచనలు, సామానుల జాబితా, కవితలు, కథలు, లేఖ మొదలగునవి) దృష్టియందుంచుకొని లేఖనం చేస్తారు.<br>04.08.15 ఇష్టానుసారంగా లేదా ఉపాధ్యాయులు నిర్ణయించిన ఉపక్రమాలలో భాగంగా లేఖన ప్రక్రియను అర్థం చేసుకొంటారు. తమ లేఖనాన్ని పరీక్షించుకొంటారు. లేఖనంలోని ఉద్దేశాలను, పాఠకులను బట్టి వాటిలో మార్పులు చేస్తారు.<br>04.08.16 వివిధ రకాల సాహిత్యాలలో వచ్చిన కొత్త పదాల అర్థాన్ని తెలుసుకొని వాటిని తమ లేఖనంలో ఉపయోగిస్తారు.<br>04.08.17 విభిన్న ఉద్దేశాల గురించి లేఖనం చేయునపుడు సరియైన విరామ చిహ్నాలను (పూర్ణవిరామం, అల్పవిరామం, ప్రశ్నచిహ్నం మొ. జాగ్రత్తగా ఉపయోగిస్తారు.<br>04.08.18 తమ ఊహాశక్తి అనుసారం కథలు, కవితలు, వర్ణనలు మొదలగునవి రాయునపుడు సృజనాత్మకంగా భాషనుపయోగిస్తారు. |

# ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ఒక మాట,

1. 4వ తరగతిలో శ్రవణ, భాషణాలతో పాటు పఠన లేఖనాలు దృఢపడతాయి. ఈ తరగతిలో విద్యార్థులు భాషాకౌశల్యాలలో నిపుణతను సాధించుటతో బాటు జాతీయలక్ష్యాలు, విలువలు, జీవన కౌశల్యాలను మరింత అవగాహన చేసుకొనవలసియున్నది. ఇందులకు అనుగుణంగా పాఠ్యపుస్తకంలోని అంశాల ఎంపిక జరిగినది.

2. పాఠ్యపుస్తకంలోని "కలిసి ఉంటే కలదు సుఖం, ప్రకృతి మా నేస్తం" మొదలగు పాఠాలలో చిత్రాలు చూపించి పిల్లలు కూలంకషంగా సంభాషించేలా స్వేచ్ఛాపూరిత వాతావరణాన్ని కల్పించాలి. చదవటానికి, రాయడానికి ప్రోత్సహించాలి.

3. పిల్లలు వినడం, ఆలోచించి మాట్లాడటం, ధారాళంగా చదవటం, అర్థం చేసుకొని సొంత మాటల్లో చెప్పడం, భావాన్ని గ్రహించడం, స్వీయరచన, సృజనాత్మక వ్యక్తీకరణ, జీవనకౌశల్యాలు మరియు పరిశుభ్రత, ప్రకృతిని గౌరవించుట, సమయపాలన, వినయం, సౌభ్రాతృత్వం సహకారం, బాధ్యతనెరుగుట, మహిళా సబలీకరణ, ఓర్పు, సమానత, గుణగ్రాహకత, క్రీడాస్ఫూర్తి, ప్రత్యేకావసరాలు కలవారు, వృద్ధుల యెడ శ్రద్ధ, మొదలగు విలువలు పెంపొందించుకొనుటకు పుస్తకంలోని ప్రకృతి మా నేస్తం, దీక్ష, లూయీ బ్రెయిల్, తెలుగు బిడ్డ మొదలగు అంశాలను, చిత్రాలను ఉపయోగించుకోవాలి.

4. పాఠాన్ని ప్రారంభించేముందు పాఠంలోని చిత్రాల ఆధారంగా పిల్లలచేత మాట్లాడించాలి. ఆలోచింపచేసే ప్రశ్నలు అడగాలి.

5. మన భారత జెండా, తెలుగు బిడ్డ ఈ పాఠాలను పిల్లలు భాషావగాహనతో రాగయుక్తంగా చదివి రసాస్వాదన చేసేందుకు దేశభక్తి పెంపొందించుకొనేందుకు సహకరించాలి. పరిచిత అంశాలపై స్వీయభావనను ప్రకటించేటట్లు చూడాలి.

6. విద్యార్థులలో పట్టుదల, వృద్ధులు ప్రత్యేకావసరాలు కలవారి ఎడల శ్రద్ధ కలిగేలా చూడాలి. దీనికి దీక్ష, సంకల్పం మొదలగు పాఠాలను, అదనపు బాలసాహిత్యాన్ని కూడా ఉపయోగించుకోవాలి.

7. స్వాతంత్ర్యదినోత్సవం, భారతకోకిల మొదలగు పాఠాల ద్వారా పిల్లల్లో దేశభక్తి పెంపొందేలా ప్రోత్సహించాలి. స్త్రీ, పురుష సమానతాభావం పెంపొందేలా చూడాలి. అందలి భావావగాహనతో పాటు తమకంటే చిన్నవారితోను, పెద్దవారితోను మాట్లాడవలసిన విధానంపై విద్యార్థులు శ్రద్ధ వహించేలా చూడాలి. అదే విధంగా కర్తవ్య నిర్వహణపై దృష్టి పెట్టేలా చూడాలి.

8. పొదుపు, తెలుగు బిడ్డ మొదలగు పాఠాలు చదువునపుడు పిల్లలలో సమయపాలన, శుచి శుభ్రములు, పట్టుదల మొదలగు వానిపై దృష్టి ప్రసరించేలా ప్రోత్సహించాలి.

9. ఒకటి, రెండు తరగతులు పూర్తయ్యేసరికి శ్రవణ, సంభాషణ సామర్థ్యాలు దృఢపడతాయి. ఈ తరగతిలో పఠన, లేఖనాలపై దృష్టి కేంద్రీకరించాలి. వాటి లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా, విద్యార్థి కేంద్రంగా, కృతి ప్రాధాన్యంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. అదనపు బాలసాహిత్యాన్ని వినియోగించాలి.

10. ఈ దశలో పాఠ్యపుస్తకంలోని గేయాలను చదవటంతో పాటు స్వీయరచన పఠనాలపై కూడా శ్రద్ధ పెట్టేటట్లు చూడాలి. దీనికై చావడి పఠనం, అదనపు సాహిత్యాన్ని వినియోగించాలి.

11. ఈ దశ నుండే వార్తా పత్రికలు, దూరదర్శన్, రేడియో కార్యక్రమాలు మొదలగు వాటిని ఉపయోగిస్తూ బడిలో భాషను నేర్పుట ద్వారా బడి బయట కూడా వివిధ సందర్భాలలో పిల్లల భాషా అధ్యయనంపై దృష్టిని కేంద్రీకరించునట్లు చేయవచ్చును.

12. సమాచార వినిమయం ఎక్కువ అవుతున్న ఈ ఆధునిక కాలంలో భాషకు మరింత ప్రాధాన్యం పెరిగింది. కావున బడిలోనే భాషకు పటిష్టమైన పునాదులు వేయవలసి యున్నది. అదే సమయంలో భాషను ఆధునిక పద్ధతిలో విద్యార్థులు ఆలోచనా, అవగాహనా శక్తులను పెంపొందించే విధంగానూ, పిల్లలే స్వయంగా జ్ఞానాన్ని నిర్మించుకొనే విధంగానూ బోధించుటకు బదులు అభ్యసించుటకు ప్రాధాన్యతను ఇవ్వవలసి వున్నది.

- సూచన: ఈ పాఠ్యపుస్తకంలోని కొన్ని పాఠాల రచయితల/కవుల/కాపీరైట్ హక్కుదారుల వివరములు లభ్యం కాలేదు. వాటికై ప్రయత్నములు కొనసాగుచున్నవి. వివరములు/చిరునామ తెలిసినచో "తెలుగు సెక్షన్, మహారాష్ట్ర స్టేట్ టెక్స్ట్ బుక్ బ్యూరో, బాలభారతి, సేనాపతి బాపట్ రోడ్, పుణె, మహారాష్ట్ర"కు తెలియజేయమనవి.

# విషయసూచిక


**మొదటి మెట్టు**

| క్రమ సంఖ్య | పాఠం | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | మన భారత జెండా! – సంకలనం– శ్రీ శిష్ట్లు మధుసూధనరావు | 1 |
| 2. | కలసి ఉంటే కలదు సుఖం | 5 |
| 3. | పచ్చని చెట్లు – కీ.శే. గిడుగు రాజేశ్వరరావు | 11 |
| ★ | ప్రకృతి మా నేస్తం. (చేవడి పఠనం) | 15 |
| 4. | స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు | 16 |
| 5. | సచిన్ తెండూల్కర్ | 20 |
| 6. | కృష్ణాష్టమి | 24 |

**రెండవ మెట్టు**

| క్రమ సంఖ్య | పాఠం | పుట సంఖ్య |
|---|---|---|
| 7. | పొదుపు – కీ.శే. వక్కలంక లక్ష్మీపతిరావు | 31 |
| ★ | బంగారు మనసు (చేవడి పఠనం) | 36 |
| 8. | పరమానందయ్య శిష్యుల కథ | 37 |
| 9. | లేఖ | 43 |
| ★ | గుజ్జనగూళ్ళాట | 45 |




| | | |
|---|---|---|
| 10. | తెలుగు బిడ్డ – శ్రీ నార్ల చిరంజీవి | 46 |
| 11. | సన్మానం ఎవరికి ? | 51 |
| ★ | రైల్వే లెవెల్ క్రాసింగ్ నియమాలు | 55 |
| 12. | చిట్టెలుకతో చెలిమి | 57 |
| 13. | దీక్ష – సంకలనం – శ్రీ తుంబలి శివాజీ | 61 |
| ★ | లూయీ బ్రెయిల్ (చేవడి పఠనం) | 65 |
| 14. | డుబుక్..... డుబుక్.... బుడుక్.... బుడుక్.... – శ్రీ ఏడిద కామేశ్వరరావు | 66 |
| 15. | సంకల్పం – అర్చన | 70 |
| 16. | భారత కోకిల | 74 |
| 17. | పద్య తోరణం | 78 |
| 18. | ఉపాయం –శ్రీ పైలం కన్నం నాయుడు | 83 |
| 19. | పొడుపు కథలు | 86 |


మూడవ మెట్టు

నాలుగవ మెట్టు



మొదటి మెట్టు

# 1. మన భారత జెండా



ఎగిరిందీ మన భారత జెండా
ఎగిరిందీ మన పవిత్ర జెండా
త్రివర్ణములతో తళతళ లాడే
ముచ్చటైన మన భారత జెండా || ఎగిరిందీ ||

గాంధీ బాటలో–నడిచెదము
అహింస మార్గము–నేర్చెదము
ఆ మహనీయుల ఆలోచనలకు
ప్రతిరూపాలై–నిలిచెదము || ఎగిరిందీ ||



తెలుపు రంగు–శాంతికి చిహ్నం
పచ్చదనం మన–పాడిపంటలు
కాషాయం మన–త్యాగ నిరతిరా
ధర్మచక్రమే–సత్యసాధనము || ఎగిరిందీ ||

దేశరక్షణకు–ప్రాణాలొడ్డిన
భరతమాతకే–ముద్దుబిడ్డలం
ఆ మహనీయుల త్యాగనిరతిని
తరతరాలకు–చాటి చెప్పుదాం || ఎగిరిందీ ||




**ఉ.సూ.** వార్షికోత్సవంలో పిల్లలతో పై చిత్రంలోవలె దేశనాయకుల వేషాలు వేయించి అభినయింపజేయవచ్చును.

**I. వినండి–చెప్పండి.**

1) మన జాతీయ పక్షి పేరేమిటి ?

2) మన జాతీయ గీతమేది ?

3) మన జాతీయ మృగమేది ?



**II. తెలుసుకోండి–నేర్చుకోండి.**

**అర్థాలు :**

త్రివర్ణములు = మూడు రంగులు; చిహ్నము = గుర్తు; త్యాగనిరతి = త్యాగము నందు ఆసక్తి; ప్రాణాలు + ఒడ్డిన = ప్రాణములు అర్పించిన.

అ) భారత జెండాను ఎవరు తయారు చేశారు ?

ఆ) పట్టికను పూరించండి.

| | పక్షి | గీతం | మృగము |
|---|---|---|---|
| 1. జాతీయ | నెమలి | జనగణమన | పెద్దపులి |
| 2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర | పాలపిట్ట | మా తెలుగుతల్లి | కృష్ణజింక |
| 3. తెలంగాణ రాష్ట్ర | ............ | ............... | ............ |
| 4. మహారాష్ట్ర రాష్ట్ర | ............ | ............... | ............ |

**III. ఆలోచించండి–చెప్పండి–రాయండి.**

**అ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.**

1) భారత జెండాలో ఎన్ని రంగులు ఉన్నాయి ? అవి ఏవి ?

2) అహింసా మార్గంలో నడిచినది ఎవరు ?



**ఆ) ఐదు వాక్యాలలో సమాధానములు రాయండి.**

1) జెండాలోని రంగులు వేటికి చిహ్నాలు ?

2) తరతరాలకు ఏమని చాటి చెప్పుదాం ?

**ఇ) కింది ప్రశ్నలకు సమాధాన పత్రంలో సరియైన సమాధానం గుర్తించండి.**

1) భారత జెండా ఎన్ని వర్ణములు కలది ?

(అ) ఏకవర్ణం (ఆ) త్రివర్ణములు (ఇ) ద్వివర్ణం (ఈ) బహువర్ణములు

2) తెలుపు రంగు దేనికి చిహ్నం ?

(అ) అశాంతికి (ఆ) హింసకి (ఇ) శాంతికి (ఈ) అహింసకి

2

3) గాంధీజీ ఏ మార్గము అనుసరించెను ?

(అ) విప్లవ (ఆ) అతివాద (ఇ) హింస (ఈ) అహింస



**సమాధాన పత్రము**

| ప్రశ్న | అ | ఆ | ఇ | ఈ |
|---|---|---|---|---|
| 1 | ○ | ● | ○ | ○ |
| 2 | ○ | ○ | ○ | ○ |
| 3 | ○ | ○ | ○ | ○ |

## IV. భాషను తెలుసుకుందాం.

**అ) కింది పదములు ఏ వాచకములో రాయండి.**

(1) మాత (2) గాంధీ (3) పంట

**ఆ) కింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి.**

(1) పాడి పంటలు (2) తళతళలాడు (3) తరతరాలు

**ఇ) ఉక్త లేఖనము :**



1) ముచ్చటైన మన భారత జెండా.
2) ధర్మచక్రమే సత్యసాధనము.
3) అహింసా మార్గము నేర్పెదము.

## V. సృజనాత్మకత

**అ) దేశభక్తి గేయాలను రాసి స్నేహితులతో పంచుకోండి. రాగంతో పాడండి.**


**ఆ) హస్త లిఖితం : కింది చేతివ్రాతను చదవండి**

పుస్తకం హస్తభూషణం అంటారు. పుస్తకం చేతిలో ఉంటే స్నేహితుడు తోడున్నట్లే. పుస్తకాలు విజ్ఞానంతో పాటు వినోదాన్ని కూడ కలిగిస్తాయి. చక్కని పదబంధాలను తెలుసుకోవచ్చు. భాష పెంపొందుతుంది. పుస్తకం పఠనం వల్ల సమయం సద్వినియోగం అవుతుంది. ఇప్పుడు ఆకర్షణీయమైన రంగు రంగుల చిత్రాలతో కూడిన అందమైన పుస్తకాలెన్నో లభిస్తున్నాయి. వాటిని చదివి స్నేహితులతో పంచుకోవచ్చు. కొని, బహుమతిగా ఇవ్వవచ్చు.



**వి.సూ.** మరికొన్ని దేశభక్తి గీతాలు నేర్చుకొని దేశభక్తిని పెంపొందించుకోండి.

CMYK




క్రియలు:

కింది వాక్యాలను చదవండి.

అతడు అన్నము తినుచున్నాడు.

ఆమె పాఠము వ్రాయుచున్నది.

ఉపా : సీతా ! గీతగీసిన పదాలు దేనిని తెలియచేయుచున్నవి ?

సీతా : పనిని తెలియచేయుచున్నవి.

ఉపా : వీటిని ఏమంటారో తెలుసా ?

విద్యా : 'పని పదాలు'

ఉపా : అది సరియైనదే. కానీ వీటిని 'క్రియ'లు అనాలి. ఇవి రెండు రకాలు. 'పై వాక్యంలోని తినుచున్నాడు, వ్రాయుచున్నది', అనునవి వాక్యము యొక్క పూర్తి అర్థాన్ని తెలియచేస్తున్నాయి కదా. అందువలన వీటిని **'సమాపక క్రియలు'** అంటారు. విష్ణూ! ఇప్పుడు సమాపక క్రియలు అంటే ఏమిటో చెప్పు.

విష్ణు : వాక్యము యొక్క పూర్తి అర్థాన్ని ఇచ్చే క్రియలను 'సమాపక క్రియలు' అంటారు.

ఉపా : చాలా చక్కగా చెప్పావు. ఇప్పుడు ఈ వాక్యాలు చదవండి.

వాడు అన్నము తిని

ఆమె పాఠము వ్రాసి

వారు బంతితో ఆడుకొని

పై వాక్యాలలో 'తిని, వ్రాసి, ఆడుకొని' అనునవి వాక్యము యొక్క పూర్తి అర్థాన్నిస్తున్నాయా ?

విద్యా : లేదు.

ఉపా : వీటిని ఏమంటారో తెలుసా ?

విద్యా : అసంపూర్తి క్రియలు.

ఉపా : ఆ విధంగా అనకూడదు. వీటిని 'అసమాపక క్రియలు' అంటారు. వాణీ! నువ్వు 'అసమాపక క్రియలు' అంటే ఏంటో చెప్పు.

వాణి : వాక్యము యొక్క పూర్తి అర్థాన్నివ్వని క్రియలను **'అసమాపక క్రియలు'** అంటారు.

ఉపా : శభాష్ ! బాగా చెప్పావు.

క్రింది వాక్యములలో గీతగీసిన పదాలు ఏ క్రియలో రాయండి.

1. వాడు పాఠమును చదివి, గృహపాఠము వ్రాశాడు.
2. ఆమె పూలను కోసి, మాల కట్టుచున్నది.
3. ఆమె పాటను విని, మేము చాలా ఆనందించాము.





4



CMYK

# ౨. కలిసి ఉంటే కలదు సుఖం






చూశారా పిల్లలూ! ఆ అవయవాలవలె సమాజంలోని ప్రతి ఒక్కరు ఒకరికొకరు సహకరిస్తూ ఎవరి పనులు వారు సక్రమంగా చేస్తూ పోతే ప్రగతిని సాధిస్తారు. దేశం కూడా అభివృద్ధి చెందుతుంది.

**I. ఆలోచించండి-చెప్పండి.**



**అ) 'కలిసి వుంటే కలదు సుఖం' - ఇలాంటి మరొక సామెత చెప్పండి.**


**ఆ) కింది గడులలో చిత్రాలను గీసి సామెతలు చెప్పండి.**

1) ______ కి చెలగాటం. ______ కు ప్రాణం సంకటం.

2) ______ పోయి ______ తో మొరపెట్టుకున్నట్లు.

3) అంద ______ పండ్లు పుల్లన.

**ఇ) పాఠాన్ని నాటకీకరణ చేయండి.**



**II. ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

**అ) ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.**

1) గోపన్న సాయంత్రం వరకు ఎక్కడ పనిచేశాడు?
2) అవయవాలన్నీ ఎవరి మీద నమ్మె చేశాయి ?
3) పొట్ట చేసే పని ఏమిటి ?
4) ప్రగతిని సాధించాలంటే ఏం చేయాలి ?

**ఆ) ఐదు వాక్యాల్లో సమాధానములు రాయండి.**

1) అవయవాలు పొట్టను గురించి ఏమనుకున్నాయి ?
2) చెవులు ఏ విధంగా సమ్మెకు మద్దతు ఇచ్చాయి ?
3) అవయవాలు తాము చేసిన తప్పును ఏ విధంగా తెలుసుకున్నాయి ?

**ఇ) ఖాళీలను పూరించండి.**

1) గోపన్న శరీరంలోని ______ అన్నీ సభ చేశాయి.
2) నీ పనిని తక్కువ ______ వేశాం.
3) ఎవరి పనులు వారు సక్రమంగా చేస్తూ పోతే ______ సాధిస్తారు.

**III. భాషను తెలుసుకుందాం.**

**అ) జంట పదాలు రాయండి.**

| | |
|---|---|
| 1) చెట్టూ <u>చేమ</u> | 2) రాయీ ______ |
| 3) అన్నా ______ | 4) అక్కా ______ |




**ఆ) సమూహంలో సరిపడని భిన్నపదాన్ని గుర్తించి కింద గీతగీయండి.**

ఉదా: కాళ్ళు, చేతులు, నాలుక, <u>పిచ్చుక.</u>

1) చెట్లు, ప్రజలు, పూలు, పండ్లు
2) ఉదయం, మధ్యాహ్నం, గ్రామం, సాయంత్రం.

7

ఇ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) ట్రాక్టరు శబ్దానికి చెవులు గడియలు పడిపోయాయి.
2) మేము ఆహారాన్ని నోటికి అందించం.
3) మీరంతా నా మీద అలిగి సమ్మె చేశారు.

ఈ) కింది పట్టికను చూసి వాక్యాలు రాయండి.



| | | |
|---|---|---|
| గోపన్న పొలం | తో | పనిచేసి అలసిపోయాడు. |
| అవయవాలన్నీ సమ్మె చేయడం | కి | పొట్టకు ఆహారం అందలేదు. |
| గోపన్న ఉత్సాహంగా పొలం పని | లో | వెళ్ళాడు. |
| కాళ్ళు, చేతులు నీరసం | | వేలాడి పోయాయి. |



ఉ) కింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించండి.

1) భోజనం 2) అవయవాలు 3) మద్దతు
4) దుమ్ము, ధూళి 5) ప్రగతి

## IV. సృజనాత్మకత.

1) ఐకమత్యమే మహా బలం' అనే నీతిని తెలిపే కథను రాయండి.

2) ఇచ్చిన సూచన ఆధారంగా గడులను పూరించండి.

(1) నదిలో ధాన్యం : | గో | దా | వ | రి | న | ది |


(2) నదిలో సముద్రం (ఇంగ్లీషులో) : | మూ | | న | ది |

(3) కృష్ణునితో నది : | | | న | ది |

(4) 'గ' గుణింతంతో నది : | | | న | ది |

3) శరీర అవయవాలను తల నుండి క్రిందకు క్రమంలో అమర్చండి.

(1) పాదాలు (2) అరచేతులు (3) కంఠం (4) కాళ్ళు
(5) నోరు (6) నడుము (7) తల (8) చేతులు
(9) పొట్ట



## V. అనులేఖనం.


అ) చూచి తప్పులు లేకుండా రాయండి.

1) నొప్పులకు ఓర్చుకోలేకుండా వున్నాం.
2) ఇక విశ్రాంతి తీసుకుంటాం.
3) మమ్మల్ని క్షమించు.

విశేషణము :–

ఉపా : నా చేతిలో ఏం ఉన్నది ?
రఘు : 'ఆపిల్' పండు.
ఉపా : ఇది భాషాభాగములో దేన్ని తెలియచేస్తుంది ?
వనజ : నామవాచకము.
ఉపా : ఇది ఏ 'రంగు'లో ఉన్నది ?
కరుణ : **'ఎర్రగా'**
ఉపా : దీని 'రుచి' ఎట్లా ఉంటుంది ?
సలీం : **'తియ్యగా'**
ఉపా : డేవిడ్ ! 'ఎర్రగా, తియ్యగా' అనేవి దేన్ని తెలియజేస్తున్నాయి ?
డేవిడ్ : ఆపిల్ పండు విశేషాన్ని తెలియజేస్తున్నాయి.
ఉపా : కాబట్టి వీటిని మనం ఏమనవచ్చు ?
విద్యార్థులు: 'విశేషాలు'
ఉపా : కాదు. విశేషణము. ఇప్పుడు మీరు విశేషణం అంటే ఏంటో చెప్పండి.
లలిత : నామవాచకము యొక్క విశేషమును తెలుపునది **విశేషణము**.

విశేషణము




పండు ఎర్రగా ఉంది

______________________

______________________

______________________

కింది వాక్యములను గమనించండి.

- ఆ గుర్రము వేగముగా పరుగెత్తుచున్నది.
- ఆమె చక్కగా పాడుచున్నది.
- కిరణ్ అక్షరములను గుండ్రంగా, అందంగా వ్రాయుచున్నాడు.
- వాడు సీతాఫలము పళ్ళను శుభ్రముగా కడిగినాడు.

ఉపా : గీతగీసిన పదాలు భాషాభాగములలో దేనిని తెలియజేయుచున్నవి ?
కిరణ్ : 'విశేషణములు'
ఉపా : సాయి ! ఈ విశేషణములు దేని గురించి తెలియజేయుచున్నవి ?
సాయి : క్రియను గురించి తెలియజేయుచున్నవి ?
ఉపా : స్వరూప్ ! వీటిని మనం ఏమనవచ్చు ?
స్వరూప్ : 'క్రియా విశేషణాలు'

కింది వాక్యాలలో క్రియావిశేషణములను గుర్తించండి.

1) వాళ్ళు ఉత్సాహంగా పని చేయుచున్నారు.
2) కాళ్ళూ, చేతులూ నీరసంతో వేలాడి పోయాయి.

**హరిత సైన్యం ఉపక్రమం :** ఆంధ్ర కేసరి పాఠశాలలోని హరిత సైన్యం విద్యార్థి సభ్యులు ఒక కూడలిలో ఒక వీధి నాటకం ప్రదర్శించారు. అందులో ప్లాస్టిక్ సంచుల వల్ల పర్యావరణానికి కలిగే హానిని ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్ సంచులు నిషేధించి పాత వార్తా పత్రికలతో సంచులను ఎలా తయారు చేయాలో అంచెలవారిగా, చక్కగా వివరించారు. ఇలా పునరుపయోగ, పునర్నిర్మిత వస్తువుల ద్వారా చెత్తను తగ్గించి పర్యావరణ రక్షణకు ఏ విధంగా సహాయ పడవచ్చో తెలిపారు.

**మీరు కూడా అలా చేస్తారా ! మరైతే గమనించండి.**

- కాగితాన్ని ఒకవైపు చిత్రంలో చూపిన విధంగా అంచులా మడవాలి.
- కాగితం రెండు చివరలను మధ్యలోకి ఒక దానిపై మరొకటి ఒక సెం.మీ. వచ్చునట్లు మడచి అతికించండి.
- కింది భాగం ఒక సెం.మీ. మడచి అతికించండి.
- ఇప్పుడు అంచుకు రంధ్రాలు చేయాలి.
- ఇప్పుడు లావుపాటి పురికొసలను అంచులకు గల రంధ్రాలలో నుండి దూర్చి ముళ్ళు వేయండి. చేతులు (హేండిల్స్) తయారైనవి. సంచి మీద మీకు నచ్చిన బొమ్మను పాత పత్రికల నుండి కత్తిరించి అతికించవచ్చు. లేదా మీరు స్వంతంగా గీసిన బొమ్మను, స్టిక్కర్ ఏదైనా అతికించవచ్చు.
- అంతే ! మీరు తయారు చేసిన, మీ అందమైన పర్యావరణమిత్ర చేతి సంచి తయారైంది చూడండి.



ప్లాస్టిక్కు సంచికి వీడ్కోలు చెప్పండి.
పర్యావరణాన్ని రక్షించండి.




10

# ౩. పచ్చని చెట్లు



పచ్చని చెట్లే మనకు
పాఠాలెన్నో చెబుతాయి
కన్న వారిలా పిలిచి
కథ లెన్నో వినిపిస్తాయి. ॥పచ్చని॥

గాలిలోని విషమేమున్నా
కంఠంలోనే నిల్పుకొని
ప్రాణ వాయువును మనకు
ప్రసాదించి రక్షిస్తాయి... ॥పచ్చని॥

కలకల పాడే పక్షులు ఎన్నో
కాపురముండే టందులకు
కొమ్మలు రెమ్మలు పెంచుకొని
ఇమ్ముగ ఆశ్రయ మిస్తాయి. ॥పచ్చని॥

కాయలు పండ్లూ చూపి
హాయిగా నీడను కురిపి
అందరినీ రా రమ్మని పిలిచి
ఆదరించి ప్రేమిస్తాయి. ॥పచ్చని॥

నీటి మబ్బులను నిలిపి
నిండు వాన కురిపించి
మనకెంతో ఉపకారం చేస్తూ
మంచి నడత నేర్పిస్తాయి. ॥పచ్చని॥

**'వృక్షోరక్షతి రక్షితః'**

ఉ.సూ : విద్యార్థులను విహారయాత్రలకు తీసుకువెళ్ళి, ప్రకృతి దృశ్యాలను చూచి ఆనందిస్తూ, ఆరాధిస్తూ వాటిని గురించి కవితలు చెప్పునట్లు, అధిక సమాచారాన్ని సేకరించేటట్లు చేయాలి.

## I. వినండి-చెప్పండి.

అ) 1) మీకు తెలిసిన పూల చెట్ల పేర్లను, ఫలాలిచ్చే చెట్ల పేర్లను చెప్పండి.
2) మీకు ఇష్టమైన చెట్టును గురించి ఐదు వాక్యాలు చెప్పండి.

ఆ) **విద్యార్థుల మధ్య వేప, కొబ్బరి, అరటి, మామిడి మొదలగు చెట్లు, వాటి ఉపయోగాల గూర్చి చర్చ జరిపించండి.**

ఉదా : డేవిడ్ :సార్! నేను మామిడి చెట్టు గురించి చెప్తాను. మామిడి పండ్లు తింటానికి ఉపయోగిస్తాము. మామిడి పండ్లతోనూ, కాయలతోనూ జామ్, పచ్చళ్ళు తయారు చేస్తారు.

## II. తెలుసుకోండి-నేర్చుకోండి.

**అర్థాలు :**

ఇమ్ముగ = ఇంపుగా, తగిన విధంగా; నడత = నడవడి, ప్రవర్తన



## III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

అ) **ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.**

1) చెట్లు మనకు ఏ వాయువును అందిస్తాయి ?
2) చెట్ల కొమ్మలు వేటికి ఆశ్రయమిస్తాయి ?

ఆ) **ఐదు వాక్యాల్లో సమాధానములు రాయండి.**

1) చెట్ల వలన కలుగు ఉపయోగాలేవి ?
2) చెట్లు మనకు మంచి నడతను ఏ విధంగా నేర్పిస్తాయి ?

ఇ) **సరియైన సమాధానం గుర్తించి రాయండి.**

1) మనకు ప్రాణవాయువు నిచ్చి రక్షించేవి ___________
(అ) కూరగాయలు (ఆ) పండ్లు (ఇ) చెట్లు (ఈ) నీరు



2) చెట్లు తమ కొమ్మల్లో ఆశ్రయమిచ్చేది ___________
(అ) పక్షులకు (ఆ) జంతువులకు (ఇ) పువ్వులకు (ఈ) పండ్లకు

3) నీటి మబ్బులను నిలిపి వానలు కురిపించేవి ___________
(అ) కొండలు (ఆ) గుట్టలు (ఇ) చెట్లు (ఈ) భవనాలు

ఈ) 1. **గేయాన్ని సరియైన క్రమంలో రాయండి.**

ప్రాణవాయువును మనకు
గాలిలోని విషమేమున్న
ప్రసాదించి రక్షిస్తాయి
కంఠంలోనే నిల్పుకొని



2. **గేయాన్ని పూరించండి.**

పచ్చని చెట్లే మనకు


___________________

___________________

కథలెన్నో వినిపిస్తాయి.

CMYK

## III. భాషను తెలుసుకుందాం.




### అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) పచ్చని చెట్లు మనకు పాఠాలు చెపుతాయి.
2) కలకల పాడే పక్షులు ఎన్నో కలవు.
3) ఇమ్ముగ ఆశ్రయమిస్తాయి.
4) మన కెంతో ఉపకారం చేస్తాయి.
5) మంచి నడత నేర్పిస్తాయి.

### ఆ) గీతగీసిన పదాలకు వచనాన్ని మార్చి రాయండి.

1) చెట్టు మనకు పాఠాన్ని చెపుతుంది.
2) చెట్టు కాయలు, పండ్లు ఇస్తుంది.

### ఇ) కింది పదాలను సొంత వాక్యాల్లో ఉపయోగించండి.

1) ప్రాణవాయువు
2) ఆశ్రయమిచ్చుట
3) ఆదరించుట
4) మంచి నడత



### ఈ) దోషరహిత పదానికి ☑ గుర్తు పెట్టండి.

ఉదా : ☑ ప్రసాదించు, ☐ పసాదించు, ☐ ప్రస్రాదించు, ☐ ప్రసాద్రించు.

1) ☐ కంఠం, ☐ ఖంఠం, ☐ కంటం, ☐ ఖంటం

2) ☐ కద, ☐ కథ, ☐ కధ, ☐ కత

3) ☐ ప్రాణము, ☐ పాణము, ☐ పానము, ☐ ప్రానము

4) ☐ పాటము, ☐ ఫాటము, ☐ ఫాఠము, ☐ పాఠము





CMYK

## IV హరిత సైన్యం ప్రాజెక్టులు

విద్యార్థులను జట్లుగా చేసి చెట్ల రక్షణను గురించిన నినాదములను తయారు చేయించండి.
కూడలిలో వాటిని ప్రదర్శించి సమాజంలో పర్యావరణ స్పృహ కలిగించండి.

JJTC5H




**వాక్య రకములు :**



వాక్యములు బోధించు అర్థమునుబట్టి నాలుగు రకములుగా విభజింపబడినవి.

కింది వాక్యాలు గమనించండి.

- మబ్బులు వానను కురిపిస్తాయి. (నిశ్చయము)
- సూర్యుడు తూర్పున ఉదయించును. (సత్యము)

ఒక సత్యమును గాని, నిశ్చయమును గాని తెలిపే ఇటువంటి వాక్యములను **నిశ్చయార్థక వాక్యములు** అంటారు.

- ఆమె ఇంటికి వెళ్ళలేదు.
- వాడు బడికి రాలేదు. – ఈ వాక్యములు వ్యతిరేకమైన అర్థమును తెలుపుచున్నవి కదా.

ఇటువంటి వాక్యములను **వ్యతిరేకార్థక వాక్యములు** అంటారు.

- నీవు ఎక్కడకు వెళ్ళావు ?
- ఆమె ఏమి చేయుచున్నది ? – ఈ వాక్యములు ప్రశ్నించుచున్నవి. ఇట్టి వాక్యములను **ప్రశ్నార్థక వాక్యములు** అంటారు.
- ఆహా ! ఏమా పూవుల అందము.
- అబ్బో ! ఆ తోట ఎంత అందముగా ఉన్నది.

ఈ వాక్యములు ఆశ్చర్యమును తెలియజేయుచున్నవి.
ఇట్టి వాక్యములను **ఆశ్చర్యార్థక వాక్యములు** అంటారు.

కింది వాక్యాలు ఏ రకమునకు చెందినవో రాయండి.

1) ఇక్కడ ఏవో అడుగుజాడలు కన్పిస్తున్నాయి.
2) ఆహా ! ఆ ఇంద్రధనస్సు ఎంత అందముగా ఉన్నదో !
3) ఒకేసారి లోపలికి వెళ్ళటం మంచిది కాదు.
4) నీకు ఏ ఆట అంటే ఇష్టం ?

**వాక్య రకములు :**

- నిశ్చయార్థక వాక్యములు
- వ్యతిరేకార్థక వాక్యములు
- ప్రశ్నార్థక వాక్యములు
- ఆశ్చర్యార్థక వాక్యములు

# ప్రకృతి మా నేస్తం (చేవడీ పఠనం)






పండుటాకును పడవగ జేశాం.
పడవలో మేము షికారుకెళ్ళాం.


ఎండుటాకును గొడుగుగ జేశాం.
ఎండకు వానకు భయపడకున్నాం.





పొడుగు ఆకుతో వంతెన వేశాం.
వంతెన మీదుగ హాయిగ వెళ్ళాం.





మెత్తటి ఆకును పరుపుగజేశాం.
సన్నని ఆకును దుప్పటి జేశాం.





లేత ఆకును భుజించి వేశాం.
పచ్చని ఆకును గూడుగ చేశాం.

ఆకులే మాకు సర్వస్వం
ప్రకృతి అంతా మా నేస్తం



15

# 4. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




(వేదికను కొందరు విద్యార్థులు అలంకరిస్తున్నారు)

**ఉపా** : మీరంతా వేదికను చాలా చక్కగా అలంకరించారు. చూడముచ్చటగా ఉంది. శ్రీదేవి! ఈనాటి కార్యక్రమం నీవు నడిపించాలి.

**శ్రీదేవి** : అలాగే! టీచర్!

**ఉపా** : మేరీ! స్కౌట్ విద్యార్థులను అందరిని రమ్మను. ముఖ్య అతిథి వచ్చే సమయమైంది. వారిని ఆహ్వానించాలి.

**మేరీ** : అలాగే! టీచర్!

(ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధాన ప్రవేశ ద్వారము దగ్గరకు వెళతారు. ముఖ్య అతిథిని ఆహ్వానించి వేదిక వద్దకు తీసుకొని వస్తారు.)

**శ్రీదేవి** : ఇప్పుడు మన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ. భారత్‌గారు జెండా ఎగురవేస్తారు. మనం అందరం జెండా వందనం చేద్దాం. మన జాతీయ గీతాన్ని పాడుదాం. తర్వాత మన ముఖ్య అతిథిగారు మనకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సందేశాన్ని ఇస్తారు.


16

ముఖ్య అతిథి : మీ అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను. ఈనాడు మనం 68వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఇది మన జాతీయ పండుగ. మన దేశాన్ని దాదాపు 200 సంవత్సరాలకుపైన బ్రిటీషువారు పరిపాలించారు. వారి పాలన



నుండి మన దేశానికి స్వాతంత్రం రావడానికి ఎందరో మహానుభావులు రేయింబవళ్ళు కృషి చేశారు. కారాగార శిక్షలను అనుభవించారు. ప్రాణాలను కూడా త్యాగం చేశారు. అట్టి త్యాగధనులను స్మరించుకోవడం మన కర్తవ్యం. మహాత్మా గాంధీ, బాలగంగాధర తిలక్, భగత్ సింగ్ మొదలగు దేశ నాయకులెందరో అవిరామంగా కృషి చేశారు. వారి శ్రమ ఫలంగా లభించిన మన దేశాన్ని ప్రగతిపథంలో నడిపించుట మీ అందరి కర్తవ్యము. "ఈనాటి బాలలే రేపటి పౌరులు". మీరంతా శ్రద్ధగా చదువుకోవాలి. మంచి పౌరులై దేశాభివృద్ధికి పాటు పడాలి.

**జై హింద్............... జై భారత్.**

శ్రీదేవి : ఇంత మంచి సందేశాన్నిచ్చిన ముఖ్య అతిథిగారికి ధన్యవాదములు.
ఇప్పుడు నాల్గవ తరగతి విద్యార్థులు ఒక దేశభక్తి గేయం పాడుతారు.

నాల్గవ తరగతి విద్యార్థులు :-

ఎగరాలోయ్....... ఎగరాలోయ్
మన త్రివర్ణ జెండా ఎగరాలోయ్



శ్రీదేవి : చక్కని గేయం పాడిన నాల్గవ తరగతి విద్యార్థులకు ధన్యవాదములు. ఇప్పుడు మూడవ తరగతి విద్యార్థులు ఒక అభినయగీతాన్ని ప్రదర్శిస్తారు.

మూడవ తరగతి విద్యార్థులు:-

మేమంతా వీరులం ...... భరతమాత బిడ్డలం.

శ్రీదేవి : చక్కని అభినయగీతాన్ని ప్రదర్శించిన మూడవ తరగతి విద్యార్థులకు ధన్యవాదములు. ఇప్పుడు రఫీ వందన సమర్పణ చేస్తాడు.

రఫీ : ధన్యవాదములు శ్రీదేవి. మనకు మంచి సందేశాన్నిచ్చిన ముఖ్య అతిథిగారికి ధన్యవాదములు. ఈ కార్యక్రమం ఇంత చక్కగా, జయప్రదంగా జరగడానికి సహకరించిన మీ అందరికీ నా కృతజ్ఞతలు.
జై హింద్!

(పిల్లలందరూ మిఠాయిలందుకొని ఆనందంగా ఇళ్ళకు వెళ్ళారు.)

## I. వినండి-చెప్పండి.

1) ఏ పండుగలను జాతీయ పండుగలని అంటారు ?
2) జాతీయ పండుగలకు, ఇతర పండుగలకు భేదం ఏంటి ?
3) గణతంత్ర దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటాం ?



## II. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) ఒకటి, రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి.

1) మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది ?
2) ముఖ్య అతిథిని ఎవరెవరు ఆహ్వానించారు ?

### ఆ) నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.

1) ముఖ్య అతిథి స్వాంతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇచ్చిన సందేశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.
2) స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మూడు, నాలుగు తరగతుల విద్యార్థులు ఏ విధంగా పాల్గొన్నారు?

### ఇ) చదవండి-తెలుసుకోండి.

| దేశభక్తి గేయం | గేయాన్ని రచించిన వారు |
|---|---|
| వందేమాతరం | బంకిం చంద్ర ఛటర్జీ |
| జనగణమన | రవీంద్రనాథ్ ఠాగూర్ |
| ఏదేశమేగినా ఎందు కాలిడినా | రాయప్రోలు సుబ్బారావు |
| దేశమును ప్రేమించుమన్నా | గురజాడ వేంకట అప్పారావు |



## III. భాషను తెలుసుకుందాం.

### అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) మన దేశాన్ని దాదాపు 200 సంవత్సరాలు బ్రిటీష్ వారు పాలించారు.
2) దేశనాయకులెందరో అవిరామంగా కృషి చేశారు.
3) మీరంతా శ్రద్ధగా చదువుకోవాలి.
4) చక్కని అభినయగీతాన్ని ప్రదర్శించారు.

JK367A

### ఆ) కింది పదాలను సొంతవాక్యాలలో ప్రయోగించండి.

1) సందేశము 2) రేయింబవళ్ళు 3) స్మరించుట 4) అవిరామం

## IV. సృజనాత్మకత.

1) 'దేశభక్తి'ని తెలియపరచే పనులు నీవు ఏం చేశావు? ఏమేం చేస్తావు?
2) గణతంత్ర దినోత్సవం గురించి చర్చించండి.
(జనవరి 26 - గణతంత్ర దినోత్సవం, వేడుకలు)

ఉ.సూ: 1) విద్యార్థులు తమ బాధ్యతలను తెలుసుకొని సక్రమంగా నిర్వహించేటట్లు చూడాలి. బాధ్యతా నిర్వహణ ప్రాధాన్యత గుర్తించేటట్లు చూడాలి.
2) గణతంత్ర దినోత్సవం గురించి విద్యార్థులను చర్చింపచేయండి.

# 5. సచిన్ టెండూల్కర్



## సచిన్ రమేష్ టెండూల్కర్



జన్మదినం : 24 ఏప్రిల్ 1973

మొదటి టెస్ట్-మ్యాచ్: 15 నవంబరు 1989 పాకిస్తాన్‌కు పోటీగా
మొదటి వన్‌డే ఇంటర్నేషనల్ (ODI): 18 డిసెంబరు 1989 పాకిస్తాన్‌కు పోటీగా

ఓడిఐ శతకాలు **49**

ఓడిఐ అర్ధశతకాలు **96**



టెస్ట్ శతకాలు **51**

ఓడిఐ పరుగులు **18,426**

టెస్ట్ పరుగులు **15,921**

చివరి టెస్ట్-మ్యాచ్ : 14 నవంబర్ 2013 వెస్ట్ ఇండీస్‌కు పోటీగా

చివరి ఓడిఐ : 18 మార్చ్, 2012 పాకిస్తాన్‌కు పోటీగా





**సచిన్‌కు భారతరత్న పురస్కారం**
భారతరత్న అందుకున్న వారందరిలో పిన్నవయస్కుడు **సచిన్**

### ప్రపంచ రికార్డులు

- పురుషుల ఓడిఐలో రెండు సెంచురీలు సాధించిన మొట్టమొదటి ఆటగాడు.
- అత్యధిక సంఖ్యలో టెస్ట్ మ్యాచ్‌లు, ఓడిఐలు ఆడిన క్రీడాకారుడు.
- అంతర్జాతీయ క్రికెట్‌లో నూరు సెంచురీలు సాధించిన ఏకైక క్రీడాకారుడు.
- టెస్ట్ క్రికెట్‌లో 50 సెంచురీలు చేసిన ఏకైక క్రీడాకారుడు.
- టెస్ట్ క్రికెట్‌లో 15,000 పరుగులు సాధించిన మొట్టమొదటి బ్యాట్స్‌మన్.
- అత్యధిక ప్రపంచ రికార్డులు సాధించుటలో ప్రపంచ రికార్డు.

### పురస్కారాలు

- అర్జున్ అవార్డు
- రాజీవ్ గాంధీ ఖేల్ రత్న
- పద్మశ్రీ
- మహారాష్ట్ర భూషణ్
- పద్మ విభూషణ్
- భారత రత్న

వార్తాపత్రికలలోని కత్తిరింపులు, చిత్రాలు, ఫోటోలు, నినాదాలు, సమాచారం, ముద్రిత లేదా హస్తలిఖిత అంశాలు, కవితలు మొదలగు వాటిని కళాత్మకంగా అమర్చుటను కొలాజ్ అంటారు. ఒకే అంశం గురించి లేదా వివిధ అంశాలను ఒకచోట చేర్చి కొలాజ్ చేయవచ్చు.

20

# నాకు నచ్చిన క్రికెట్ క్రీడాకారుడు





**మనస్సును కదిలించిన సచిన్ వీడ్కోలు ప్రసంగం**

సచిన్, క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతూ జీవితంలో తనకు సహాయపడిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపాడు– అతని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అతని కోచ్, డాక్టర్లు, ట్రైనర్లు, మేనేజర్లు, మీడియా మరియు అతనికి అండగా నిలిచినవారందరికీ.



సచిన్!
మాకు
గర్వకారణం

1999 ప్రపంచ కప్ మ్యాచ్‌లు జరుగుతుండగా సచిన్ తండ్రి ప్రొఫెసర్ రమేష్ తెండూల్కర్ స్వర్గస్థులైనారు. సచిన్ ఇంగ్లాడు నుండి భారతదేశానికి వచ్చి ఇటువంటి హృదయవిదారకమైన సమయంలోగూడా కొద్ది సమయం మాత్రమే ఉండి, వెంటనే మ్యాచ్ ఆడడానికి తిరిగి వెళ్ళారు. తరువాత మ్యాచ్‌లో కెన్యాకు పోటీగా ఔట్ కాకుండా శతకాన్ని (101 బంతులలో 140 పరుగులు తీసి) కొట్టాడు ఆ సెంచురీని తన తండ్రికి అంకితమిచ్చాడు.

సచిన్ తన గురువు రమాకాంత్ ఆచరేకర్‌గారి గురించి తన చివరి ఆట ముగింపు ప్రసంగంతో ఏమని చెప్పారు ?

గత 29 సంవత్సరాలుగా సర్ ఎన్నడూ, ఎప్పుడూ 'వెల్ ప్లేడ్' అని నాతో అనలేదు. కారణం నేను సంతృప్తి చెంది నిర్లక్ష్యంతో కష్టపడనేమో అనేది ఆయన ఉద్దేశ్యమై ఉండవచ్చు. ఇప్పుడు బహుశా ఆయన వెల్ డన్ అని అభినందించవచ్చు. ఎందుకంటే నా జీవితంలో ఇక మ్యాచ్‌లు లేవు సర్! నేను క్రికెట్‌ను చూస్తుంటాను. క్రికెట్ నా హృదయంలో ఎల్లప్పటికి నిలిచి ఉంటుంది. కానీ నా జీవితంలో మీరందించిన సహకారం అమూల్యమైనది. ఎల్లవేళలా మీకు కృతజ్ఞుడను.





ఒక చిన్నారి సచిన్ అభిమాని తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్ క్రీడాకారుని ''జీవితం మరియు క్రికెట్'' గురించి ఈ కొలాజ్ తయారు చేసింది. మీరు కూడా మీకు నచ్చిన వ్యక్తి గురించి ఒక కొలాజ్ చేయవచ్చు.



21

## I. వినండి-చెప్పండి.






భారతరత్న పురస్కారం భారతదేశంలో పౌరులకు అందే అత్యుత్తమ పురస్కారం. ఇది జనవరి 2, 1954లో భారతదేశ మొదటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ చేత స్థాపించబడింది. ఈ పౌర పురస్కారం కళ, సాహిత్య, విజ్ఞాన, క్రీడా రంగాలలో అత్యుత్తమ కృషికి ప్రదానం చేస్తారు. ఇప్పటివరకు నలభై మందికి ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. 2014లో ఈ పురస్కారాన్ని సచిన్ రమేష్ తెండూల్కర్ మరియు సి.ఎన్.ఆర్. రావు పొందారు.


భారతరత్న పురస్కారం పొందిన వారి జాబితాను కంప్యూటర్‌లో వెదకండి. (సెర్చ్ చేయండి) మీకు నచ్చిన వారి కొలాజ్ తయారు చేయండి.

## II. అర్థాలు :

అత్యధిక = మిక్కిలి ఎక్కువ, క్రీడాకారుడు = ఆటగాడు, ఏకైక = ఒకే ఒక, స్వర్గస్థులగుట = మరణించుట, హృదయవిదారకం = మిక్కిలి దుఃఖం, అమూల్యమైనది = వెలకట్టలేనిది


## III. ఆలోచించండి-చెప్పండి.

1) సచిన్ తెండూల్కర్ తన గురువు గురించి ఏమి చెప్పారు ?
2) సచిన్‌కి లభించిన పురస్కారాలేవి ?
3) కొలాజ్ అంటే ఏమిటి ?



## IV. సృజనాత్మకత.

అ. కింది చిత్రాలను తీరికవేళల్లో మీ చిత్తుపుస్తకం మూలల్లో ఒక్కోపేజీలో ఒకటి గీయండి. ఆ పేజీల కొసలను బొటనవేలు సహాయంతో గబగబా తిప్పండి. చలించే చిత్రం (యానిమేషన్) మిమ్మల్ని ఆనందపరుస్తుంది.



**ఆ.** పాఠంలో చదివారుగా! సచిన్ తెండూల్కర్ వంటి గొప్ప క్రీడాకారుడు తన జీవితంలో సహాయపడిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపాడని. మీకు ఎప్పుడైనా ఎవరైనా సహాయం చేశారా ? మీరు కూడా గుర్తు చేసుకుని రాయండి మరి!

## నా మనఃపూర్వక కృతజ్ఞతలు.

**కుటుంబం :**

**స్నేహితులు :**

నాకు ఆరోగ్యం
బాగోనపుడు నన్ను
సందర్శించిన
స్నేహితులకు
నా ధన్యవాదాలు.



**ఉపాధ్యాయుడు :**


**ప్రత్యేక సందర్భం :**

నీవు ఎప్పుడైనా ఎవరికైనా సహాయపడ్డావా ? వాళ్ళు నీకు కృతజ్ఞతలు చెప్పారా ? మెచ్చుకున్నారా ? వీటిని గురించి తరగతిలో చెప్పండి.

ఉదా:- **రాధ:** నేను మా తమ్ముడు ఒకసారి కుక్కపిల్లకు దెబ్బ తగిలితే అమ్మ సాయంతో పసుపు వేసి కట్టు కట్టాం. అది మా వైపు కృతజ్ఞతా భావంతో కుయ్ కుయ్ మంటూ ప్రేమగా చూసింది.

# ౬. కృష్ణాష్టమి


రెండవ మెట్టు




మన భారతదేశం భిన్న సంస్కృతులకు నిలయం. అందరూ కలిసిమెలిసి సహజీవనం గడపడానికి పండుగలు ఒక వారధి. మన సంస్కృతి, సంప్రదాయాలు పండుగలలో ప్రతిబింబిస్తాయి. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు వారి వారి పండుగలను బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకుంటారు. హిందువులు చేసుకొనే ముఖ్య పండుగలలో కృష్ణాష్టమి ఒకటి. దీనినే 'జన్మాష్టమి' అని కూడా అంటారు.

శ్రావణ బహుళ అష్టమినాడు అర్ధరాత్రి యదువంశంలో దేవకీ, వసుదేవుల పుత్రునిగా కృష్ణుడు జన్మించాడు. యశోదానందుల ఇంట పెరిగాడు.

కృష్ణుడు కంసుడు, నరకాసురుడు వంటి అనేక మంది రాక్షసులను సంహరించి ప్రజలకు సంతోషాన్ని కలిగింపచేశాడు. అందువల్ల కృష్ణుని జన్మదినాన్ని ప్రజలు నాటినుంచి పర్వదినంగా జరుపుకుంటున్నారు. ఈరోజు వేకువ జామునే లేచి కాలకృత్యాలు తీర్చుకొని చన్నీటి స్నానం చేస్తారు. ఈ పర్వదినాన ఇల్లు వాకిలి శుభ్రపరచుకొని, రంగవల్లులతో, రకరకాల తోరణాలతో ఇంటిని అలంకరిస్తారు. పగలంతా ఉపవాసం వుండి రాత్రికి పూజలు చేస్తారు. అర్ధరాత్రి సమయాన కృష్ణుడు తమ ఇంట ప్రవేశిస్తాడని నమ్ముతూ చిన్ని కృష్ణుని పాదాలను ఇంటిముంగిట తీర్చిదిద్దుతారు.



24



కృష్ణుడు జన్మించిన మరుసటి రోజు బాలకృష్ణుని తలచుకొంటూ ఒక కుండలో పెరుగు, మరమరాలు వేసి గుడి ఎదుట ఉట్టిని కడతారు. ఉట్టిని కట్టే తాడును రంగురంగుల పూలతో అలంకరిస్తారు. ఈ పూల తాడుకు డబ్బులు కూడా కడతారు. ఎవరైతే ఆ ఉట్టిని కొడతారో వారికి ఆ డబ్బు బహుమతిగా ఇవ్వబడుతుంది.

ఈ ఉట్ల పండుగనే మహారాష్ట్రలో **'దహిహండి'** అంటారు. మహారాష్ట్రలోని ముంబయి మరియు ఇతర నగరాలలో ఈ ఉట్లు కొట్టడం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది.




పెద్ద పెద్ద భవనాలకు మధ్య అలంకరించిన ఉట్లను కడతారు. ఉట్లను కొట్టడానికి పిల్లలు, యువకులు వలయాకారంగా నిలబడతారు. పిరమిడ్ ఆకారంలో ఒకరి భుజములపై ఒకరు ఎక్కుతూ ఉట్టిని చేరి పగులగొట్టడం జరుగుతుంది. మేళ తాళాలతో. "ఆలారే ఆలా..... గోవింద ఆలా" అంటూ అన్ని ప్రాంతాలు తిరుగుతూ దహిహండీ పగులగొడతారు. కొన్ని ప్రాంతాలలో యువతులు కూడా ఉట్లను కొట్టడం జరుగుతుంది. ఈ పండుగ ఎంతో సందడితో సంతోషంగా జరుపుకుంటారు.

**ఉ.సూ:** విద్యార్థులచే బాలల బొమ్మల భారతము, భాగవతము, ఈసపు నీతి కథలు, జాతక కథలు, మొదలగు కథలను చదివించి గ్రంథాలయమును ఉపయోగించుచు వారి పఠనాసక్తి పెంపొందేలా చూడండి.

## I. సంభాషించండి–వినండి–చెప్పండి.

1) కృష్ణుడు ఎక్కడ జన్మించాడు ? ఎవరింట పెరిగాడు ?
2) ఉట్టి ఎందుకు కొడతారు ?
3) పండుగ రోజులలో మీరు ఇంటిని ఎలా అలంకరిస్తారు ?
4) తులసి మొక్కను చూశారా ? దాని ఉపయోగాలు తెలుసుకోండి ?
5) మహారాష్ట్ర రాజధాని ఏది ?



## II. తెలుసుకోండి–నేర్చుకోండి.

**అర్థాలు :**

వారధి = వంతెన; పర్వదినం = పండుగ; రంగవల్లులు = ముగ్గులు;
జన్మదినం = పుట్టిన రోజు.

## III. ఆలోచించండి–చెప్పండి–రాయండి.

### అ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.



1) భారతదేశం దేనికి నిలయం ?
2) హిందువులు చేసుకొనే ముఖ్య పండుగలు ఏవి ?
3) కృష్ణుడు ఎవరి పుత్రుడు ?
4) ఉట్టికి కట్టిన డబ్బు ఎవరికి బహుమతిగా ఇవ్వబడుతుంది ?
5) ఉట్టిని కొట్టడానికి ఎలా నిలబడతారు ?

### ఆ) నాలుగైదు వాక్యాల్లో సమాధానములు రాయండి.

1) భారతదేశంలో వివిధ మతాల వారు జరుపుకునే పండుగలేవి ?
2) 'కృష్ణాష్టమి' పండుగను ప్రజలు ఎలా జరుపుకుంటారు ?
3) ఉట్టిని ఎలా అలంకరిస్తారు ?
4) 'దహిహండీ'ని యువకులు ఎలా పగులగొడతారు ?

### ఇ) సరియైన సమాధానం గుర్తించి రాయండి.

1) 'కృష్ణాష్టమి' జరుపుకునే రోజు ___________

1) ఆశ్వయుజ అమావాస్య 2) భాద్రపద చవితి
3) శ్రావణ బహుళ అష్టమి 4) ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి

2) కృష్ణుడు ఏ వంశమునకు చెందినవాడు ?

1) రఘువంశము 2) యదువంశము

3) ఇనవంశము 4) మౌర్యవంశము



3) కృష్ణుడు చంపిన రాక్షసుడు ఎవరు ?

1) జరాసంధుడు 2) రావణాసురుడు

3) నరకాసురుడు 4) హిడింబాసురుడు

4) ఉట్ల పండుగను మహారాష్ట్రలో ఇలా అంటారు.

1) దహిహండి 2) కృష్ణ జననం

3) కృష్ణావతారం 4) కృష్ణలీల

## ఈ) ఖాళీలను పూరించండి.




1) సహజీవనం గడపటానికి ______ ఒక వారధి.

2) మహారాష్ట్రులు ఈ పండుగను ______ అంటారు.

3) ఆ పూల తాడుకే ______ కూడా కడతారు.

## IV. భాషను తెలుసుకుందాం.

### అ) కింది పదాలను సొంతవాక్యాల్లో ఉపయోగించండి.

1) అలంకరించు 2) బహుమతి 3) వలయాకారం

4) మేళతాళాలు

### ఆ) పర్యాయ పదాల్ని రాయండి.

1) పుత్రుడు 2) ఇల్లు 3) జన్మించుట

4) పర్వదినం 5) పూవులు

### ఇ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) పండుగలను బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకుంటారు.

2) రంగురంగుల పూలతో అలంకరిస్తారు.

3) ముంబయి నగరంలో కృష్ణాష్టమి నాడు ఉట్టి కొట్టడం ఒక ప్రత్యేకత.

### ఈ) కింది వాక్యాలు ఏ కాలమునకు చెందినవో రాయండి.

1) శ్రావణ బహుళ అష్టమి నాడు కృష్ణుడు జన్మించాడు.

2) ఉట్టి కొట్టిన వారికి డబ్బు బహుమతిగా ఇస్తారు.

3) మేళ తాళాలతో ఈ పండుగ జరుపుకుంటారు.



27

## V. విశేషాంశములు:

తెలుగు సంవత్సరాలు 60. సంవత్సరానికి పన్నెండు నెలలు. నెలకు శుక్లపక్షము, కృష్ణ పక్షము అని రెండు పక్షములు. పక్షమునకు పదిహేను తిథులు. అవి పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్ఠి, సప్తమి, అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య/పూర్ణిమ. అమావాస్య తరువాత వచ్చే పాడ్యమి నుండి పూర్ణిమ వరకు శుక్లపక్షము. పూర్ణిమ తరువాత పాడ్యమి నుండి అమావాస్య వరకు కృష్ణపక్షము.

## VI. సృజనాత్మకత

1) ఉట్టి కొట్టే విధానాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

2) కృష్ణుడు ఉట్టిపై నుండి వెన్నను తీస్తున్న సన్నివేశాన్ని చిత్రీకరించండి.

3) బతుకమ్మ గురించి 10 వాక్యాలు రాయండి.

4) మీ పుట్టిన రోజు గురించి 10 వాక్యాలు రాయండి.

5) గడినుడిని ఇచ్చిన ఆధారాలతో పూరించండి.

| | 1 | | | |
|---|---|---|---|---|
| 1 | బా | | | |
| | | | | |
| 2 | భా | | | |
| | | | | |
| 3 | తి | | | |

నిలువు:–

1. మీ పాఠ్యపుస్తకం పేరు


అడ్డం:–

1. నూతులకు మరో పేరు
2. సూర్యునికి మరో పేరు
3. ఒక పుణ్య క్షేత్రం.

JKKZAK

28

# కాలములు

| జరిగిన పనిని తెలియజేయుకాలము<br>**భూతకాలము** | జరుగు చున్న పనిని తెలియజేయుకాలము<br>**వర్తమానకాలము** | జరుగ బోవు పనిని తెలియజేయుకాలము<br>**భవిష్యత్కాలము** |
| --- | --- | --- |
| <br>పాలు తాగెను. | <br>పాలు తాగుచున్నది. | <br>పాలు తాగబోవుచున్నది. |
| <br>పుస్తకములు సంచిలో పెట్టెను. | <br>పుస్తకములు సంచిలో పెట్టుచున్నాడు. | <br>పుస్తకములు సంచిలో పెట్టబోవుచున్నాడు. |
| <br>పూలను కోసెను. | <br>పూలను కోయుచున్నది. | <br>పూలను కోయబోవుచున్నది. |

బొమ్మల సహాయంతో కింది పట్టికను పూరించండి.

| క్రియాపదము | వర్తమాన కాలము | భూత కాలము | భవిష్యత్కాలము |
|---|---|---|---|
| ఉదా :<br>పాడు | పాడు చున్నది. | పాడెను. | పాడ బోవు చున్నది. |
| ఆడు | | | |
| తిను | | | |
| నిద్రపోవు | | | |




CMYK

# 7. పొదుపు


పొదుపు చెయ్యండీ! దుబారా
అదుపు చెయ్యండీ!
భావిపౌరులగు బాలలు భారత
భాగ్యము పెంపొందించండి!






చిల్లర తిండ్లను తిన్నారంటే
చెడుతుందండీ! మీ ఒళ్ళు!
టీవీలు తెగ చూశారంటే
చెడుతాయండీ మీ కళ్ళు!!

పిసరు పిసరుగా నూకలు తీసుకు
వెళ్ళే చీమల చూడండీ!
బొట్టు బొట్టుగా తేనెటీగ లెటు
పట్టు పెట్టునో చూడండీ!





చిల్లర ఖర్చులు చిరుతిళ్ళ ఖర్చులు
మెల్లమెల్లగా తగ్గించండీ!
పైసపైసగా నిలువ చేసికొని
భాగ్యవంతులై మీ రుండండీ!



పశువుకు తిన్నది పుష్టిసుమా!
మనిషికి ఉన్నది పుష్టిసుమా!
చేతి సొమ్ము చేజారిన పేదలు
చిల్లి గవ్వకును కొఱగారు సుమా!



31

CMYK



తిండి పొదుపు! బట్ట పొదుపు
మాట పొదుపు మనసు అదుపు
ఉంటేనే మనిషి సుమా!
ఉంటేనే సుఖము సుమా!

పొదుపు చెయ్యండీ!
దుబారా అదుపు చెయ్యండీ!

## నేటి అదుపు రేపటి పొదుపు

### I. సంభాషించండి-వినండి-చెప్పండి.

1) మీరు టీ.వి. కార్యక్రమాలు చూస్తారా? మీకు నచ్చిన వాటిని గురించి నాలుగు వాక్యాలు చెప్పండి.
2) పొదుపు చేయటం అంటే ఏమిటి ?
3) ఏయే విషయాల్లో పొదుపు చేయవచ్చు ?
4) బయట రోడ్డు మీద ఏయే తినుబండారాలు అమ్ముతుంటారు ?
5) మనం డబ్బును ఎక్కడ దాచుకోవచ్చు ?



### II. తెలుసుకోండి-నేర్చుకోండి.

**అర్థాలు :**

దుబారా = అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టుట; అదుపు = స్వాధీనము;
పిసరు పిసరుగా = కొంచెం కొంచెంగా; భాగ్యవంతులు = ధనవంతులు; పుష్టి = బలము

### III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

**అ) సరియైన సమాధానం గుర్తించి రాయండి**



1) చిల్లర తిండి తింటే పాడయ్యేది.
   1) కళ్ళు 2) కాళ్ళు 3) ఒళ్ళు 4) బ్రతుకు
2) పిసరు పిసరుగా నూకలు తీసుకెళ్ళేవి.
   1) తేనెటీగలు 2) ఈగలు 3) దోమలు 4) చీమలు
3) తేనెపట్టు పెట్టేవి.
   1) తూనీగలు 2) తేనెటీగలు 3) తుమ్మెదలు 4) పిచ్చుకలు.
4) పశువుకు పుష్టిని కలిగించేది.
   1) తిన్నది 2) ఉన్నది 3) పంచినది 4) ఇచ్చినది



32

## ఆ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.

1) ఏ విధంగా పొదుపు చేయవచ్చు ?
2) ఆరోగ్యం ఎప్పుడు పాడవుతుంది ?
3) మనం పొదుపు చేయటం వేటి నుండి నేర్చుకోవచ్చు ?
4) డబ్బు చేజారితే ఏమవుతుంది ?

## ఇ) నాలుగైదు వాక్యాల్లో సమాధానములు రాయండి.

1) టి.వి.ని ఎక్కువగా చూడటం వలన కలుగు నష్టాలను తెలపండి.
2) తేనెటీగలు తేనెను ఎక్కడ నుంచి సంపాదిస్తాయి ?
3) భాగ్యవంతులు కావాలంటే మీరేం చేస్తారు ?
4) మానవుడు సుఖంగా వుండాలంటే ఏయే విషయాల్లో పొదుపును పాటించాలి ?

## ఈ) ఖాళీలను పూరింపుము.



1) టీ.వీ.లు తెగచూశారంటే
   చెడుతాయండీ మీ __________
2) నూకలు తీసుకువేళ్ళే
   __________ చూడండీ.
3) చిల్లర ఖర్చులు __________ ఖర్చులు
   మెల్లమెల్లగా తగ్గించండి.
4) మనిషికి ఉన్నది __________ సుమా!
5) పొదుపు చెయ్యండీ
   __________ అదుపు చెయ్యండి!

## ఉ) కింది గేయాలను పూరించండి.

1) పిసరు పిసరుగ __________
   __________ చూడండీ!
2) పశువుకు తిన్నది __________
   __________ సుమా!

## ఊ) అర్థాలు రాయండి

1) దుబారా  2) అదుపు చేయుట  3) చిరుతిళ్ళు
4) నిలువ చేయు  5) పుష్టి

## IV. భాషను తెలుసుకుందాం.

### అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) చిల్లర తిండ్లను తినరాదు.
2) చెడుతాయండి మీ కళ్ళు
3) మెల్లమెల్లగా తగ్గించండి
4) పశువుకు తిన్నది పుష్టిసుమా!




### ఆ) వచనము మార్చి రాయండి.

1) తిండి = ________ 2) పొరులు = ________

3) కళ్ళు = ________ 4) ఖర్చులు = ________

5) పశువు = ________

### ఇ) కింది పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించండి.

1) అదుపు చేయు 2) చిల్లర తిండ్లు 3) నిలువ చేసికొను

4) చిల్లిగవ్వ 5) కొఱగాక పోవు.

### ఈ) కింది పట్టికను చూసి వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| 1. పచ్చని చెట్ల | ను | వెదకి వెదకి వేసారి పోయాను. |
| 2. ఎండిన చెట్ల | కొరకు | అభినయ గేయం ప్రదర్శింపబడింది. |
| 3. చెట్లు ప్రాణవాయువు | చేత | నరికి వేయ కూడదు. |
| 4. విద్యార్థుల | వలన | అందిస్తాయి. |
| 5. రాధాకృష్ణన్‌గారు ఉపాధ్యాయుల | | చాలా కృషి చేశారు. |
| 6. ఆహారం తీసుకోవడం | | అవయవాలకు శక్తి వచ్చింది. |

## V. సృజనాత్మకత (నిత్య జీవితంలో ఉపయోగపడే సమాచారం)

### అ) కింది వాటి విషయంలో ఎలా పొదుపును పాటిస్తారో రాయండి.

| | |
|---|---|
| నీరు | 1. పని అయిన వెంటనే పంపును ఆపేస్తాను.<br>2. |
| విద్యుత్తు | 1. పగటి పూట లైట్లు వేయను.<br>2. |
| ఆహార పదార్థాలు | 1. |




## ఆ) ఆలోచించండి-చెప్పండి.

1) నీవు ఎప్పుడైనా బ్యాంకుకు వెళ్ళావా ?
2) బ్యాంకులో డబ్బు ఎలా జమ చేస్తారు ?
3) పోస్టాఫీసులో డబ్బు జమ చేస్తారా ? ఎలా ?
4) డబ్బు జమ చెయ్యడం వల్ల ఏం జరుగుతుంది ?
5) మాటలను పొదుపుగా వాడటం అంటే ఏమిటి ?




## ఇ) భాషాక్రీడ :

1) పిల్లలకు ఒక పదాన్నిచ్చి దాన్ని పొడిగిస్తూ వాక్యం చెప్పమనాలి.

ఉదా : రాము : రజని (పదం)
లయ : రజని మూడవ తరగతి
సలీం : రజని మూడవ తరగతి చదువుచున్నది
డేవిడ్ : రజని మూడవ తరగతి మా పాఠశాలలో చదువుచున్నది.

# బంగారు మనసు (చౌవడీ పఠనం)



బడి నుండి రాగానే పడక కుర్చీలో కూర్చుని పంటినొప్పితో బాధపడుతున్న తాతయ్యను చూచింది అంకిత. గబగబా దగ్గరకు వెళ్ళింది. "పంటినొప్పి తగ్గలేదా? తాతయ్యా!" అని అడిగింది. తగ్గలేదమ్మా. అన్నాడు తాతయ్య. అయితే పదండి డాక్టరు దగ్గరకు వెళదాం అంది అంకిత. ఉండమ్మా! మీ నాన్న వచ్చాక వెళదామన్నారాయన. ఉండండి. ఇంత నొప్పి ఎంతసేపు ఓర్చుకుంటారు? నేనిప్పుడే వస్తాను. అంటూ ఇంటిలోపలికెళ్ళింది. ఒక డబ్బా చేతబట్టుకుని వచ్చింది. ఏమిటవమ్మా ఆ డబ్బా? అని అడిగాడు తాతయ్య. ఇది నా కిడ్డీ బ్యాంక్. ఇందులో నేను దాచుకున్న డబ్బులున్నాయి. డబ్బులకోసమేగదా నాన్న వచ్చాక వెళదామన్నారు. ఇక పదండి త్వరగా వెళదాం డాక్టరుగారి దగ్గరకి అంది. తాతయ్య నవ్వుతూ నీ కిడ్డీ బ్యాంక్ డబ్బులెందుకమ్మా? అన్నారు. అంకిత తండ్రి ఆఫీసు నుండి వచ్చి తాతా మనమరాలి సంభాషణ అంతా విన్నాడు. తాతపై కూతురు చూపిన ప్రేమకు, శ్రద్ధకు సంతోషించి మెచ్చుకున్నారు. నీ కిడ్డీ బ్యాంక్ లోపల పెట్టుకొనిరా. తాతయ్యను డాక్టరు దగ్గరకు తీసుకెళదాము అన్నాడు తండ్రి. మా పాప మనసు బంగారు మనసు అన్నారు తాతయ్య.




36

# 8. పరమానందయ్య శిష్యుల కథ

పరమానందయ్యగారు గొప్ప పండితులు. సహనానికీ, శాంతానికి మారుపేరు. ఆయనకు పన్నెండు మంది శిష్యులు. పరమ అమాయకులు. వాళ్ళు చేసే పనులు నవ్వు తెప్పిస్తాయి. ఒకోసారి కోపాన్ని కూడా తెప్పిస్తాయి. వారేం చేసినా పరమానందయ్యగారు సహించి వారిని పుత్రవాత్సల్యంతో సరిదిద్దేవారు.

ఒకసారి ఒక గ్రామం నుంచి పరమానందయ్యగారికి ఆహ్వానం వచ్చింది. పరమానందయ్యగారు భార్య సుందరమ్మతో ఒంటెద్దు బండిలో బయలుదేరారు. పన్నెండు మంది శిష్యులు బండి వెనుక నడిచి వెళుతున్నారు. కొంత దూరం వెళ్ళిన తరువాత గురువుగారు శిష్యులను పిలిచి ''బండిలో నుంచి ఏమైనా సామానులు కింద పడుతుంటాయి. జాగ్రత్తగా చూస్తూండండి! కాస్త మేం నడుం వాల్చుతాం'' అని నిద్రపోయారు.


శిష్యులు 'చిత్తం అలాగే చూస్తాం'' అన్నారు. బండి కొంత దూరం వెళ్ళింది. బండి కుదుపుకు నెమ్మది నెమ్మదిగా జరిగి మరచెంబు కింద పడింది. శిష్యులు అది కింద బడటం చూశారు. గురువుగారు జాగ్రత్తగా చూడమని చెప్పారుగాని మనల్ని తీయమని చెప్పలేదు కదా! కనుక దానిని ముట్టడం తప్పు అని నిర్ణయించుకున్నారు. బండి వెనుక పోతూ చెంబు కనబడినంత వరకూ చూచారు.



కొంతసేపటికి పరమానందయ్యగారికి మెలకువ వచ్చింది. కాస్త మంచి తీర్థం పుచ్చుకొందామనుకున్నారు. ఎంత వెదికినా మరచెంబు కనబడలేదు. శిష్యులను పిలిచి ''మరచెంబు చూశార్రా?'' అని అడిగారు. అంతా ఒక్కసారిగా ''చూశామండి'' అన్నారు ''ఏది?'' అని గురువుగారు అడగగా ''ఇక్కడికి చాలా దూరంలో మరచెంబు క్రింద పడిందండి. జాగ్రత్తగా చూస్తూ వచ్చాం'' అన్నారు. ''చూస్తూ రావడమేమిటి? దానిని తేలేదా?'' అని ప్రశ్నించారు సుందరమ్మగారు. ''తేలేదమ్మా! గురువుగారు ఏ వస్తువైనా క్రింద పడితే జాగ్రత్తగా చూస్తూండమని చెప్పారండి. తెమ్మని చెప్పలేదు'' అన్నారు శిష్యులు. ''మాకు ఎక్కడ దొరికార్రా మీరు? ఎన్నిటికని ఓర్చుకోవాలి!'' అని సుందరమ్మగారు మండిపడసాగారు. శిష్యులు గురువుగారి పాదాలు పట్టుకొని ''మా వల్ల తప్పయిపోయింది. ఇక ముందు ఇటువంటి పొరపాట్లు చేయం. జాగ్రత్తగా వుంటాం'' అని బ్రతిమాలుకొన్నారు.



పరమానందయ్యగారు వారిని చూచి జాలిపడి ''బండి నుండి ఏదయినా క్రింద పడితే తీసి బండిలో వేయండి!'' అని చెప్పి ప్రయాణం సాగించారు. కొంత దూరం పోయేసరికి చీకటి పడింది. పరమానందయ్యగారు సతీసమేతంగా నిద్రపోతున్నారు. ఆ సమయంలో ఎద్దు పేడ వేసింది. శిష్యులు కింద పడ్డాయి అంటూ హడావిడి పడిపోతూ క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా ఆ పేడకళ్ళ నెత్తి బండిలోకి విసిరారు. గురువుగారు, గురుపత్ని తుళ్ళిపడి లేచి 'ఇదేమర్రా శుంఠల్లారా? బండిలోకి పేడని విసిరికొట్టారే' అని కోపంగా అడిగారు.



అందుకు ఆ శిష్యులు గురువుగారూ! మీరేకదండీ ఏది కింద పడినా వెంటనే బండిలోకి వేయమని యిందాకే చెప్పారు? పేడ కూడా కింద పడినదే కదాని తీసి బండిలోకి విసిరేశాం అంటూ బుద్ధిగా చేతులు కట్టుకొని నిలుచున్నారు.



శిష్యుల మాటలు విన్న పరమానందయ్యగారికి, సుందరమ్మగారికి నవ్వాలో, ఏడవాలో, వారినేమనాలో తోచలేదు. చివరకు వారి తెలివి తక్కువ తనానికి బాధపడుతూ బండి దిగి సమీపంలో వున్న చెఱువుకుపోయి శరీరం, బట్టలు శుభ్రం చేసుకున్నారు. బండి శుభ్రం చేయించి బండి ఎక్కి గ్రామానికి వెళ్ళారు.

గ్రామస్థులు వారిని చూచి ఎంతో సంతోషించారు. గ్రామకరణంగారి యింటిలో బస ఏర్పాటు చేశారు. నాలుగు రోజులు పిండి వంటలతో భోజనాలు పెట్టించారు. ధనం, ధాన్యం, పప్పులు, బట్టలు ఇచ్చి సన్మానించారు. ఆ దంపతులు గ్రామస్థులను ఆశీర్వదించి ఆనందంగా తిరిగి స్వగ్రామం చేరుకున్నారు.

**ఉ.సూ.:** విద్యార్థులను ఎందుకు? ఏమిటి ? మున్నగు ప్రశ్నలడిగి తగిన సమాధానమిచ్చుచున్నారా? అనునది చూడవలెను. సంఘటనలు క్రమములో చెప్పించుట, కార్యకారణ సంబంధము తెలుసుకొనునట్లు చేయుట మున్నగు విషయములపై దృష్టి పెట్టవలెను.



39

I. వినండి-చెప్పండి.



1) మీకు తెలిసిన గురు శిష్యుల కథను చెప్పండి ?
2) మీరు మరచెంబును చూశారా ?
3) పూర్వం విద్యాభ్యాసం ఎక్కడ జరిగేది ?

II. తెలుసుకోండి-నేర్చుకోండి.

అర్థాలు :

అమాయకులు = ఏమి తెలియనివారు; పుత్రవాత్సల్యం = పుత్రునిపై ప్రేమ;
సతీసమేతంగా = భార్యతో కూడా; గురుపత్ని = గురువు భార్య; మంచి తీర్థం = మంచి నీరు;
మరచెంబు = ప్రయాణంలో త్రాగడానికి నీళ్ళు పట్టుకెళ్ళే ఒకరకమైన చెంబు;

III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

అ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.



1) గురువుగారు గ్రామానికి ఎందుకు బయలుదేరారు ?
2) శిష్యులు గురువుగారిని ఏమని బ్రతిమాలుకున్నారు ?
3) గ్రామస్థులు గురువుగారిని ఏవిధంగా సన్మానించారు ?

ఆ) నాలుగైదు వాక్యాల్లో సమాధానములు రాయండి.

1) గురువుగారు శిష్యులకు ఏమని చెప్పి నిద్రపోయారు ?
2) శిష్యులు కింద పడ్డ మరచెంబు ఎందుకు తీయలేదు ?
3) సుందరమ్మగారు శిష్యులపై ఎందుకు మండిపడ్డారు ?
4) పేడ కళ్ళ శబ్దానికి లేచిన గురువుగారు ఏం చేశారు ?
5) శిష్యులు గురువుగారికి ఏమని సమాధాన మిచ్చారు ?

ఇ) ఎవరు ఎవరితో అనిరి.

1) కాస్త మేం నడుం వాల్చుతాం.
2) మాకు ఎక్కడ దొరికార్రా మీరు.
3) మా వల్ల తప్పయిపోయింది.
4) బండి నుండి ఏదయినా కింద పడితే తీసి బండిలో వేయండి.

ఈ) సరియైన సమాధానం ఎంచి రాయండి.

1) పరమానందయ్యగారి భార్య ___________
1) తాయారమ్మ 2) సుందరమ్మ 3) బంగారమ్మ 4) నాంచారమ్మ

2) శిష్యులు బండిలో జాగ్రత్తగా వేసినది ___________
1) మరచెంబు 2) నీరు 3) పేడ 4) ధాన్యం

3) బండిలో నుండి కింద పడినది ___________
1) ధనం 2) పేడ 3) ధాన్యం 4) మరచెంబు

40

4) పరమానందయ్యగారి శిష్యులు ________

1) ఎనమండుగురు 2) నలుగురు 3) పన్నెండు మంది 4) ఐదుగురు



### ఉ) ఖాళీలను పూరించండి.

1) పరమానందయ్యగారు సహనానికి ________ మారు పేరు.

2) గురువుగారు ________ బండిలో బయలుదేరారు.

3) ఎంత వెదికినా ________ కనబడలేదు.

4) గ్రామ ________ గారి యింటిలో బస ఏర్పాటు చేశారు.

## IV. భాషను తెలుసుకుందాం.



### అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) పరమానందయ్యగారు గొప్ప పండితులు.

2) మరచెంబు కనబడినంత వరకు చూచారు.

3) జాగ్రత్తగా చూస్తూవచ్చాం.

4) పరమానందయ్యగారు శిష్యులను చూసి జాలి పడ్డారు.

### ఆ) కింది పదాలను సొంత వాక్యాలలో ప్రయోగించండి.

1) ఆహ్వానం 2) చేతులుకట్టుకొని 3) పిండి వంటలు

4) మండిపడుట 5) పొరపాటు.

### ఇ) గీతగీసిన పదాలు ఏ పురుషలో గుర్తించి రాయండి.

1) మాకు ఎక్కడ దొరికార్రా మీరు.

2) గ్రామస్థులు వారిని చూచి ఎంతో సంతోషించారు.

3) కాస్త మేం నడుంవాల్చుతాం.

### ఈ) గీతగీసిన పదాలు ఏ వాచకానికి చెందినవో గుర్తించి రాయండి.



1) మరచెంబు కింద పడింది.

2) గురువు గారు జాగ్రత్తగా చూడమని చెప్పారు.

3) ఎద్దు పేడ వేసింది.

4) సుందరమ్మగారు నిద్ర నుండి మేల్కొన్నారు.

### ఉ) కాలములను గుర్తించండి.

1) శిష్యులు బండి వెనుక నడిచి వెళుతున్నారు.

2) మరచెంబు కింద పడింది.

3) గురువు శిష్యులతో ప్రయాణం సాగిస్తున్నారు.

4) పరమానందయ్యగారు నిద్ర నుండి మేల్కొన్నారు.



41

## ఊ) పర్యాయ పదాలు

గురువు – ఉపాధ్యాయుడు

పత్ని – భార్య, సతి

బండి – శకటము

గ్రామం – ఊరు, పల్లె

### పురుషలు

నీవు ఇక్కడికి రా!
మీరు ఇక్కడికి రావలసినది.
నేను వస్తున్నాను.
మేము వస్తున్నాము.
వాడు వస్తున్నాడు.
వారు వస్తున్నారు.

ఉపాధ్యాయుడు: నల్లబల్ల మీద వ్రాసిన వాక్యాలను చదవండి. వాక్యములలో 'నీవు, మీరు' అనునవి ఎవరిని బోధిస్తున్నవి ?

**రాజా :** ఎదుటి వారిని బోధిస్తున్నవి.

**ఉపా :** వీటిని "మధ్యమ పురుష' అంటారు. నేను, మేము అనునవి ఎవరిని బోధిస్తున్నవి.

**డేవిడ్ :** తమను బోధిస్తున్నవి. వీటిని ఏ పురుష అంటారు సార్ ?

**ఉపా :** వీటిని 'ఉత్తమ పురుష' అంటారు. ఇక 'వాడు, వారు' అనునవి ఎవరిని బోధిస్తున్నవి?

**నగ్మా :** ఇతరులను తెలియజేస్తున్నవి. సార్.


**ఉపా :** వీటిని 'ప్రథమ పురుష' అంటారు. రోజా! ఇప్పుడు పురుషల గురించి నల్లబల్ల మీద రాయి.

**రోజా :**

| పురుషలు | ఏకవచనము | బహువచనము |
|---|---|---|
| ప్రథమ పురుష | వాడు | వారు |
| మధ్యమ పురుష | నీవు | మీరు |
| ఉత్తమ పురుష | నేను | మేము |

**ఉపా :** బాగా అర్థమయింది కదూ! ఇప్పుడు కింది వాక్యాలలో గీతగీసిన పదాలు ఏ పురుషకు చెందినవో రాయండి.

1) నీవు పాఠశాలకు వెళ్ళావా?
2) మేము చంద్రపూర్ వెళ్ళుచున్నాము.
3) వాడు ఏం చేస్తున్నాడు?



# 9. లేఖ



విహాన్,
ఇంటి సంఖ్య : 45/342,
శివాలయం వీధి,
అంబర్‌నాథ్.
తేది : ___________

ప్రియమైన సల్మాన్,

నీ ఉత్తరం చదివి, నీ యోగక్షేమాలు తెలుసుకొని సంతోషించాను. ఈ మధ్య మా పాఠశాల నుండి పవాయికి స్కౌట్ క్యాంప్‌కు వెళ్ళాము. 'స్కౌట్' అంటే బాలభట సంఘం. ఆ క్యాంప్ విశేషాలను నీకు తెలియచేయాలని ఈ ఉత్తరం రాస్తున్నాను. మేము క్యాంప్‌కు వెళ్ళిన ప్రాంతం అంతా చెట్లతో నిండి ఉన్నది. చూడడానికి చాలా బాగుంది. ఉపాధ్యాయుల సహాయంతో గుడారము వేసుకున్నాము. బాలభట సంఘ స్థాపకుడైన లార్డ్ బేడెన్ పావెల్ గురించిన విశేషాలు తెలియజేశారు. ప్రథమచికిత్స, దెబ్బలు తగిలితే కట్టే కట్లు, కొన్ని రకాల ముడులు (నాట్స్) ఎలా వేయాలో చూపారు. మొదటి రోజు ఈ విధంగా చాలా సందడిగా జరిగింది. ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నాము.

రెండవ రోజు మా అందరికి కొన్ని ఆటల పోటీలు జరిగాయి. మొదటిది ప్రథమ చికిత్స పెట్టెలోని మందులు, వస్తుసామాగ్రి పేర్లు రాయడం. తరువాత పోటీ సందేశం. ఇచ్చిన సందేశాన్ని చదువుకొని దానిని వేరొకరికి చెప్పాలి. ఇలా రకరకాల ఆటల పోటీలతో చాలా సరదాగా గడిపాము. ఆ రోజు రాత్రిపూట క్యాంప్ ఫైర్ వేశాము. దాని చుట్టు తిరుగుతూ 'నన్నా మున్నా రాహి హూ' అనే పాటను అందరం పాడాము. క్యాంప్‌కి రావడం వల్ల క్రొత్త వారితో స్నేహం చేయగలిగాము. అనేక క్రొత్త విషయాలు తెలుసుకున్నాము.

మూడవ రోజు కూడా ఆటపాటలతో గడిపి సాయంకాలం మళ్ళీ బస్సులో మా పాఠశాలకు చేరుకున్నాము. మీ అమ్మా, నాన్నలకు నా నమస్కారములు తెలియజేయగలవు. మీ క్షేమ సమాచారాలతో ఉత్తరం రాయి.

ఇట్లు,
నీ ప్రియ మిత్రుడు,
విహాన్

**చిరునామా**

సల్మాన్,
ఇం.నెం 86-12
దర్గా వీధి,
సోలాపూర్
మహారాష్ట్ర- 4 1 3 0 0 5



## I. వినండి-చెప్పండి.

1) మీరు మీ పాఠశాల తరపున ఏదైనా విహారయాత్రకు వెళ్ళారా ?
2) మీరు విహారయాత్రలకు వెళ్ళేటప్పుడు ఏమేం తీసుకెళ్ళారు ?
3) మీరు వెళ్ళిన విహారయాత్ర విశేషాలను చెప్పండి.

## II. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) ఒక్క వాక్యంలో సమాధానములు రాయండి.

1) స్కౌట్ అంటే ఏమిటి ?
2) బాల భట సంఘ స్థాపకుడెవరు ?
3) క్యాంప్ ఫైర్‌లో ఏం చేస్తారు ?
4) స్కౌట్ క్యాంప్ వలన కలిగే ప్రయోజనాలేమిటి ?


కబ్ – బుల్‌బుల్

### ఆ) నాలుగైదు వాక్యాల్లో సమాధానములు రాయండి.

1) క్యాంప్‌లో మొదటి రోజు ఏ విధంగా గడిచింది?
2) క్యాంప్‌లో జరిగిన పోటీ విశేషాలను రాయండి.

## III. భాషను తెలుసుకుందాం.

### అ) గీతగీసిన పదాలు ఏ పురుషకు చెందినవో రాయండి.

1) <u>మేము</u> మా స్కౌట్ ఉపాధ్యాయులం అంతా కలిసి బయల్దేరాము.
2) <u>నీవు</u> రాసిన ఉత్తరం చదివాను.
3) <u>నేను</u> పాట పాడాను.
4) <u>మీ</u> అమ్మ నాన్నలకు నమస్కారాలు.



### ఆ) గీతగీసిన పదాలు ఏ రకానికి చెందిన క్రియలో రాయండి.

1) మేము పాఠశాలకు <u>వెళ్ళి</u> అక్కడ నుండి బస్సు <u>ఎక్కాము.</u>
2) మేము గుడారము <u>వేసుకొని</u> చాలా సరదాగా <u>గడిపాము.</u>
3) మీ క్షేమ సమాచారములతో ఉత్తరం <u>రాయి.</u>

### ఇ) కింది పట్టికను చూసి వాక్యాలు రాయండి.



| | | |
|---|---|---|
| 1. నీ యోగ క్షేమాల | లో | పోటీలు పెట్టారు. |
| 2. గుడారము | ను | తెలుసుకున్నాను. |
| 3. మా అందరికి ఆటల | యొక్క | మా సామాన్లు పెట్టుకున్నాము. |
| 4. వారి నుండి అనేక విషయాల | | బస్సువచ్చింది. |
| 5. మా అందరి | కొరకు | రెండు బహుమతులు వచ్చాయి. |



**విశేషాంశాలు:** స్కౌటులో 6 నుండి 10 సంవత్సరములు వరకు గల బాలురను 'కబ్' అని, బాలికలను 'బుల్ బుల్' అని అంటారు.



44

# గుజ్జనగూళ్ళాట (చేవడి పఠనం)



చుట్టుపక్కల ఇళ్ళలోని బాలబాలికలందరు, సంస్కృతి వాళ్ల పెరట్లో చేరి ఆడుకుంటున్నారు. అంతలోనే వాళ్ల నానమ్మ మీరంతా ఏమి చేస్తున్నారు? అంటూ వచ్చింది. మేమంతా బాసన్ల ఆట ఆడుకుంటున్నాము అన్నారు పిల్లలు. ఈ ఆటనే మేము చిన్నప్పుడు గుజ్జన గూళ్ళాట అనేవాళ్ళం. దీన్నే బొమ్మలాట, గురుగులాట అని కూడా అంటారు. నన్ను కూడా మీ ఆటలో చేర్చుకుంటారా? అంది నానమ్మ. దానికి పిల్లలందరూ సంతోషంగా అంగీకరించారు. ఈ రోజు అటుకుల పాయసం వండుకుందామా? అంది నానమ్మ. "ఓ! భలే!" అన్నారు పిల్లలంతా.

మీరంతా కొద్ది కొద్దిగా అటుకులు, తురిమిన బెల్లం, పచ్చి కొబ్బరి కోరు, యాలకుల పొడి తీసుకొని రండి. నేనేమో ఇంట్లో నుంచి చిక్కటి వేడిపాలు తీసుకొని వస్తాను. మీ మీ స్టీలు గురుగులు చక్కగా కడిగి సిద్ధంగా ఉంచుకోండి అంది నానమ్మ. పిల్లలు చకచకా వారి వారి వంతు పదార్థాలను తీసుకొని వచ్చారు.


ఇక అటుకుల పాయసం చేయడం మొదలుపెడదామా? అంటూ పిల్లలందరి చిట్టి చిట్టి గిన్నెల్లో పాలు పోసింది నానమ్మ. ఇపుడు మీ మీ గురుగుల్లో కొద్ది కొద్దిగా అటుకులు, తురిమిన బెల్లం, పచ్చి కొబ్బరి కోరు, యాలకుల పొడి వేసి బాగా కలిపి మూత పెట్టండి అంది. కమ్మని వాసనకు పిల్లలకు నోరూరింది. ఇక తినేయవచ్చా నానమ్మా! అని చంచాలు పట్టుకున్నారు. ఇప్పుడే కాదురా నాన్నా! అటుకులు కొంచెం నానాలి. కాసేపు ఆడుకొని రండి అంది.

కాసేపు తర్వాత పిల్లలంతా చిట్టి చంచాలతో కమ్మని పాయసాన్ని లొట్టలేసుకుంటూ తినడం మొదలు పెట్టారు. వారి పిల్లికూన కూడా మ్యావ్! మ్యావ్! మంటూ పాయసాన్ని నాకేసింది.

# 10. తెలుగు బిడ్డ

మూడవ మెట్టు

(తాతగారు వాలుకుర్చీలో సాయంకాలం అరుగుమీద విశ్రాంతిగా కూర్చున్నారు. ఎప్పటిలా పిల్లలందరూ ఆయనచుట్టూ చేరారు.)



**తాతగారు :** పిల్లలూ! నిన్న చెప్పిన పద్యాలు నేర్చుకున్నారా? ఏదీ! ఒక్కొక్కరుగా చెప్పండి.

**గిరిజ :** వెలుగు రాకముందె వేగ నిదురలెమ్ము
ప్రొద్దు బొడవ నిదుర బోవరాదు
సోమరి తనమేల శుచి శుభ్రముల యందు
తెలిసి నడచుకొమ్ము తెలుగు బిడ్డ!

**రవి :** శ్రద్ధలేని యెడల చదువు సాములు రావు
శ్రద్ధయున్న రాని చదువు లేదు
శ్రద్ధ కలిగెనేని చంద్ర మండల యాత్ర
సులభ సాధ్యమె యగు తెలుగు బిడ్డ!

**సుజాత :** గడచి పోయినట్టి క్షణము తిరిగి రాదు
కాలమూరకెపుడు గడపబోకు
దీపమున్న యపుడె దిద్దుకోవలె నిల్లు
విలువ దెలిసి చదువు తెలుగు బిడ్డ!

**నారాయణ :** కలిసి కట్టు తనము ఘనముగా కావలె
ఆటకైన మంచి పాటకైన
ఐకమత్య భావమంత కంతకు బెంచి
తేజరిల్ల వలయు తెలుగు బిడ్డ!

46

## I. వినండి - చెప్పండి.

1) పద్యాలను రాగయుక్తంగా, స్పష్టంగా చదవండి.
2) శుచి శుభ్రములను పాటించుటకు నీవేమి చేయుదువు ?
3) అక్షరాస్యత ఆవశ్యకత గురించి నీ అభిప్రాయాన్ని నీ మిత్రులతో పంచుకోండి.
4) చంద్రమండలానికి మొదట వెళ్ళిన వారి పేర్లు చెప్పగలవా ?

## II. తెలుసుకోండి-నేర్చుకోండి-రాయండి.

1. అర్థాలు: వేగ = వెంటనే; ప్రొద్దు పొడవ = సూర్యుడు ఉదయించిన తర్వాత.

భావం : ఓ తెలుగు బిడ్డా! వెలుతురు రాకముందే నిద్ర మేల్కొనవలెను. సూర్యోదయమగు వరకు నిద్రపోరాదు. శుచి శుభ్రములు పాటించుటలో సోమరితనము పనికిరాదు. ఈ విషయాలు తెలిసికొని ప్రవర్తింపవలెను.

2. అర్థాలు: సులభసాధ్యము = తేలికగా సాధింపవచ్చు.

భావం : ఓ తెలుగు బిడ్డా! శ్రద్ధ లేనిచో చదువురాదు. శ్రద్ధ పెట్టి చదవనిచో తెలిసికోలేని విషయము ఉండదు. శ్రద్ధ వున్నచో మనం చంద్రమండలానికి కూడా తేలికగా వెళ్ళిరావచ్చు.

3. అర్థాలు: ఊరక = వ్యర్థముగా; దిద్దుకొను = చక్క చేసికొను.

భావం : ఓ తెలుగు బిడ్డా! కాలాన్ని వ్యర్థముగా ఎప్పుడూ గడుపరాదు. ఎందుకనగా వ్యర్థమయిన కాలం తిరిగి పొందలేము. వెలుతురు వుండగానే మనం ఇంటిని శుభ్రం చేసుకోగలము. కనుక కాలం విలువ తెలిసికొని గడుపవలెను.

4. అర్థాలు: కలిసి కట్టు తనము = ఐకమత్యము, మిత్రులుగా వుండు; ఘనము = గొప్ప; పెంచి = ఎక్కువ చేసి.

భావం : ఓ తెలుగు బిడ్డా! ఆటలకైనా, పాటలకైనా అందరూ కలిసిమెలిసి యుండుట అవసరం. అందరూ ఐకమత్యాన్ని అలవరచుకుంటే భావి జీవితంలో కీర్తి పొందగలరు.

## III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) సరియైన సమాధానం గుర్తించండి.

1) ఎప్పటి వరకు నిదుర పోరాదు ________


1) సాయంత్రం వరకు 2) ప్రొద్దుబొడుచు వరకు
3) రాత్రి వరకు 4) మధ్యాహ్నం వరకు



2) చంద్రమండల యాత్ర సాధ్యమగును __________

1) ధనం కలిగేనేని   2) భయం కలిగేనేని

3) శ్రద్ధ కలిగేనేని   4) బాధ కలిగేనేని



3) ఇల్లు చక్కదిద్దుకొను సమయం __________

1) నిద్ర పోవునపుడు   2) చీకటి ఉండగానే

3) దీపమున్న యపుడె   4) ఎండ ఉన్నయపుడె.

4) మానవునకు కావలసినది __________

1) కలిసి కట్టు తనము   2) సోమరితనము

3) పిరికితనము   4) మొండితనము

## ఆ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.



1) సోమరి తనం ఏ విషయంలో ఉండకూడదు ?

2) చదువు రావాలంటే ఏమి అవసరం ?

3) తిరిగి రానిది ఏది ?

4) జనులు ఎటువంటి భావాన్ని పెంచుకోవాలి ?

## ఇ) నాలుగైదు వాక్యాలలో సమాధానములు రాయండి.

1) మానవుడు ఎటువంటి పనులను చేయరాదు ?

2) శ్రద్ధ వున్నచో ఏమి సాధింపవచ్చు ?

3) దీపము వుండగానే ఇల్లు దిద్దుకో అంటే ఏమిటి ?

4) ఐకమత్యము అవసరం అని ఎట్లు చెప్పగలవు ?

## ఈ) ఖాళీలను పూరింపుము.

1) సోమరి తనమేల __________ యందు

2) శ్రద్ధయున్న రాని __________ లేదు

3) గడచి పోయినట్టి __________ తిరిగిరాదు.

4) కలిసి కట్టు తనము __________ గా వలె.

## ఉ) కింది పద్యములను పూరింపుము.

1) వెలుగు రాక ముందె __________

__________

__________

__________ తెలుగు బిడ్డ

2) గడచి పోయి నట్టి __________

__________

__________

__________ తెలుగు బిడ్డ

## ఊ) కింది అర్థాలకు తగిన పదాలను పద్యముల నుండి రాయండి.

1) తొందరగా = వేగ   2) తేలికగా పొందవచ్చు = __________

3) వ్యర్థముగా = __________   4) అందరూ కూడి యుండుట = __________

## III. భాషను తెలుసుకుందాం.

### అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగములో రాయండి.

1) వేగ నిదురలెమ్ము.
2) దీపమున్న యపుడే దిద్దుకోవలె నిల్లు.
3) కలిసి కట్టు తనము ఘనము గా కావలె.




### ఆ) వ్యతిరేక పదాలు రాయండి.

1) వెలుగు x చీకటి  2) వేగము x ________
3) సోమరితనం x ________  4) శుభ్రము x ________
5) శ్రద్ధ x ________  6) సులభము x ________
7) సాధ్యము x ________

### ఇ) కింది పదాలను సొంత వాక్యాలలో ప్రయోగించండి.

1) శుచి శుభ్రములు  2) సులభసాధ్యములు  3) దిద్దు కోవలెను
4) కలిసి కట్టుతనము  5) తేజరిల్లు

### ఈ) కింది వాక్యాలు ఏ కాలమునకు చెందినవో రాయండి.

1) వారు శ్రద్ధగా చదివిరి.
2) తల్లి పాలు బిడ్డలకు బలము నిస్తాయి.
3) వారు శుచి శుభ్రతలను పాటించుచున్నారు.



## IV. సృజనాత్మకత

1) మీకు తెలిసిన రెండు నీతి పద్యాలను రాయండి.
2) రెండు శతకముల పేర్లను తెలుసుకొని రాయండి.
3) సూర్యోదయాని కంటే ముందే నిద్ర లేచి మీరు ఏయే పనులను చేస్తారు పక్క పుటలోని దినచర్య దర్శినిలో క్రమ పద్ధతిలో రాయండి.

### నిఘంటువు తయారు చేద్దాం:

తరగతిలోని విద్యార్థులు ఐదు జట్లుగా ఏర్పడాలి. ఒక్కొక్క జట్టు ఒక్కొక్క విషయానికి సంబంధించిన కొన్ని పదాలు రాయాలి. అన్ని జట్టుల పదాలను అకారాది క్రమంలో అట్టమీద రాసి, వాటికి అర్థాలను కూడారాసి తరగతిలో ప్రదర్శించాలి.

ఉదా:

| విషయం | | పదాలు |
|---|---|---|
| ఇల్లు | – | గృహము, వంట |
| పండుగ | – | దీపావళి, వెలుగు |
| చెట్టు | – | శాఖ, వృక్షము |

### పద నిఘంటువు :

| | | |
|---|---|---|
| ఉపాధ్యాయుడు | = | గురువు |
| గృహము | = | ఇల్లు |
| దీపావళి | = | దీపముల వరుస, పండుగ |
| పుష్పము | = | పూవు, పువ్వు |
| వంట | = | పదార్థము వండుట |
| వెలుగు | = | కాంతి |

JLMIH6

49

సెప్టెంబర్

1

# దినచర్య దర్శిని

**ఉదయం :**

5 గం|| – 30 నిమి|| నిద్రలేచుట, పళ్ళుతోముకొనుట, స్నానం చేయుట

6 గం|| – 00 నిమి|| చదువు కొనుట, అల్పాహారం తీసుకొనుట.

6 గం|| – 30 నిమి|| పాఠశాలకు బయలుదేరుట

7 గం|| – 00 నిమి||

7 గం|| – 30 నిమి||

**మధ్యాహ్నం :–**

**సాయంత్రం :–**

**రాత్రి :–**

**ముఖ్యాంశాలు :–**

| ఆది | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |


# 11. సన్మానం ఎవరికి ?



సిరిసిల్ల గ్రామ పెద్దలు ఓసారి తమ ఊరికి ఉత్తమ సేవలు అందిస్తున్న వారిని గుర్తించి సన్మానం చేయాలనుకున్నారు. ఆ విషయమై చర్చించేందుకు పెద్దలంతా సమావేశమయ్యారు. ముందుగా ఓ పెద్దాయన లేచి ఆ ఊరి వైద్యుని సేవల్ని మెచ్చుకున్నారు. 'వారు అందరి రోగాల్ని నయం చేస్తున్నారు. కాబట్టి వారికే సన్మానం చేయాలి' అని చెప్పారు. అవునన్నట్లు తలూపారు కొందరు.



మరొకరు నిల్చొని 'న్యాయమూర్తి తన, పర భేదం లేకుండా అందరికీ సరిగా తీర్పు చెబుతున్నారు. ఆయనే ఉత్తమ సేవకుడు' అని చెప్పారు. ఆమాట వాస్తవమేనని మరికొందరు మద్దతు పలికారు. రక్షక భటులు దొంగల బారినుంచి ప్రజల్ని కాపాడుతున్నారు. కాబట్టి వారికే సన్మానం చేయాలన్న ప్రతిపాదన ను తెచ్చారు మరొకరు.



'జబ్బు చేస్తే వైద్యులు చికిత్స చేస్తారు. తప్పు చేస్తే న్యాయమూర్తి శిక్ష వేస్తాడు. అదే బడి పంతులు అయితే తప్పు చేయకుండా ఉండాలని మంచి బుద్ధులు నేర్పిస్తారు. అనారోగ్యం పాలవకుండా ఉండటానికి ఏం చేయాలో చెబుతారు.అన్నిటికంటే ముఖ్యంగా వైద్యుడు, న్యాయమూర్తి' రక్షక భటుడు వీరందరికీ చదువు చెప్పి ప్రయోజకులను చేసింది ఉపాధ్యాయులే. అందువల్ల సన్మానానికి అందరికన్నా అర్హులు వారే' అని చెప్పారు ఒకరు. ఈ మాటలకు అందరి నుంచి అంగీకారం లభించింది. అలా గ్రామ ఉత్సవం రోజున ఆ ఊరి బడిలోని గురువులందరినీ సన్మానించారు.

**I. తెలుసుకోండి–నేర్చుకోండి.**



**అర్థాలు :–**

సమావేశము = అందరూ ఒక చోటికి చేరుట; అర్హుడు = తగినవాడు

**II. ఆలోచించండి–చెప్పండి–రాయండి.**

**అ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.**

1) సిరిసిల్ల గ్రామ పెద్దలు ఎవరికి సన్మానం చేయాలనుకున్నారు ?
2) వైద్యునకు ఎందుకు సన్మానం చేయాలి ?
3) రక్షకభటుడు ఏ విధంగా సన్మానానికి అర్హుడు ?
4) న్యాయమూర్తి ఏం చేస్తాడు ?

**ఆ) ఐదు వాక్యాలలో సమాధానములు రాయండి.**

1) సన్మాన విషయంలో ఏఏ ప్రతిపాదనలు వచ్చాయి?
2) అన్ని వృత్తుల వారికన్న ఉపాధ్యాయులే ఎలా సన్మానానికి అర్హులు ?

**ఇ) సరియైన సమాధానం గుర్తించండి.**

1) ఉత్తమ సేవలను అందించిన వారిని సన్మానించాలనుకున్న వారు ____________
అ) గ్రామ అధ్యక్షుడు ఆ) గ్రామ ప్రజలు
ఇ) గ్రామ పెద్దలు ఈ) గ్రామీణులు



2) న్యాయమూర్తి సన్మానానికి ఎందుకు అర్హుడనగా ____________
అ) ఉత్తముడు ఆ) సరిగా తీర్పు చెపుతాడు
ఇ) వైద్యం చేస్తాడు ఈ) అన్యాయాన్ని ఎదిరిస్తాడు

3) జబ్బు చేస్తే వైద్యం చేసేవాడు ____________
అ) ఉపాధ్యాయుడు ఆ) వేదాంతి
ఇ) వైద్యుడు ఈ) పండితుడు

**ఈ) ఖాళీలను పూరించండి.**

1) ఊరికి ఉత్తమ సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ____________ చేయాలనుకున్నారు.
2) న్యాయమూర్తి ____________ భేదం లేకుండా తీర్పు చెపుతున్నారు.
3) రక్షకభటులు ____________ బారి నుండి ప్రజల్ని కాపాడుతున్నారు.
4) తప్పు చేస్తే ____________ శిక్ష వేస్తాడు.



**III. భాషను తెలుసుకుందాం.**

**అ) కింది వాక్యాలు ఏ కాలమునకు చెందినవో రాయండి.**

1) పెద్దలంతా సమావేశమయ్యారు.
2) వైద్యులు రోగాల్ని నయం చేస్తున్నారు.
3) న్యాయమూర్తులు సరిగా తీర్పు చెపుతున్నారు.
4) జబ్బు చేస్తే వైద్యులు చికిత్స చేస్తారు.



52

CMYK

**ఆ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1) వైద్యుల సేవలను మెచ్చుకున్నారు.
2) ఆయనే ఉత్తమ సేవకుడు.
3) జబ్బు చేస్తే వైద్యులు చికిత్స చేస్తారు.
4) బడి పంతులు మంచి బుద్ధులు నేర్పిస్తారు.




**ఇ) గీతగీసిన పదాలు ఏ పురుషలో రాయండి.**

1) వారు అందరికి రోగాలు నయం చేస్తున్నారు.
2) నేను గురువు గారిని సన్మానించాను.
3) నీవైతే ఏం చేస్తావు.

**ఈ) కింది పట్టికను చూసి అర్థవంతమైన వాక్యాలను రాయండి.**




| | | |
|---|---|---|
| అందరినీ ప్రయోజకుల | ను | మెచ్చుకున్నారు. |
| ఈ మాటల | కు | చేసింది ఉపాధ్యాయుడే |
| ఆ ఊరి వైద్యునిసేవల | | అంగీకారం లభించింది. |



**IV. సృజనాత్మకత.**

**అ) ఆలోచించండి-కథను పూర్తి చేసి పేరు పెట్టండి.**

ఒక అడవిలో నది వుంది. ఆ నదిపై వంతెన నిర్మించబడింది. నదిని దాటడానికి వంతెనకు రెండు వైపులనుంచి రెండు మేకలు మధ్యవరకు వచ్చాయి. ఒకదానికి ఎదురుగా ఒకటి నిలుచున్నాయి. ప్రక్కనించి వెళ్ళటానికి దారిలేదు. అప్పుడు మేకలు తెలివిగా అవతలి వైపుకి చేరాయి. ఏ విధంగా చేరాయో పూర్తి చేయండి.






CMYK

ఉదా: వైద్యుడు
వైద్యుడు రోగులకు మందులు ఇస్తాడు.

ఆ) రంగు కాగితాన్ని తీసుకొని దాన్ని గుండ్రంగా చుట్టండి. పైన నాలుగైదు గాట్లు పెట్టండి. వాటిని వెనుకకు మడవండి. వాటిపై కొన్ని పదాలు రాయండి ఆ పదాలతో వాక్యాలు చెప్పండి.

ఉదా : వైద్యుడు – రోగులకు మందులు ఇస్తాడు.




ఇ) విద్యార్థులను జట్లుగా చేయండి. ఒక్కొక్క విద్యార్థి ఒక పుస్తకం పేరు చెప్పాలి. జట్టులో పుస్తకం పేరు చెప్పిన విద్యార్థులు గొలుసుగా ఏర్పడాలి. పెద్ద గొలుసు చేసిన జట్టును చప్పట్లు కొట్టి ఉత్సాహపరచండి.









వి.సూ.: విద్యార్థులు అడిగిన వెంటనే తక్కున తగిన సమాధానాన్ని చెప్పగలిగే విధంగా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.

# రైల్వే లెవెల్ క్రాసింగ్ నియమాలు
## (చేవడి పఠనం)

రాజు, సీత బాబాయితో కలిసి పక్క ఊరిలోని పాఠశాలకు ఎద్దుల బండిలో బయలుదేరారు.


రైలు పట్టాలకు కొంచెం దూరంగా బండి ఆగింది.

రైలు నియమాలు పాటించండి.
సురక్షితంగా ఉండండి.

**రాజు** : బాబాయ్! ఎందుకు ఎద్దుల బండి ఆపారు ?


**బాబాయి** : రైలు బండి ఇటుగా రాబోతుంది కదా. అందుకని ఆపాను.

**సీత** : అవును రా! తమ్ముడూ! చూడు పట్టాలకు అటు ఇటు రిక్షాలు, సైకిళ్ళు, లారీలు, గుర్రపుబండ్లు, ఎన్ని వాహనాలు ఆగాయో! చూడు.




55

బాబాయి : అందుకే ఆగండి - చూడండి - దాటండి అని అక్కడ బోర్డు పెట్టారు. చూడండి.




పై సంభాషణను శ్రద్ధగా చదవండి. కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములుగా నాలుగు పర్యాయపదములు ఇవ్వబడినవి. అందులో సరియైన సమాధానమును చూపు క్రమ సంఖ్యను ఉదాహరణలో చూపిన విధంగా 'నలుపు/నీలము' చేయండి.

ఉదాహరణ : పై సంభాషణ ఎక్కడ జరిగింది? జవాబు: ① ● ③ ④

1) ఇంట్లో 2) రైల్వే పట్టాలకు దూరంగా 3) బస్ స్టేషన్ 4) పోలీస్ స్టేషన్

ప్ర. 1 పై సంభాషణలో ఎందరు పాల్గొన్నారు? జవాబు : ① ② ③ ④

1) ఇద్దరు 2) నలుగురు 3) ముగ్గురు 4) ఎనిమిది మంది

ప్ర. 2 పై సంభాషణలో ఏ వాహనం ఎక్కారు? జవాబు : ① ② ③ ④

1) రైలు 2) బస్సు 3) ఆటోరిక్షా 4) ఎద్దులబండి

ప్ర. 3 పై సంభాషణలో దేన్ని దాటాలనుకున్నారు? జవాబు : ① ② ③ ④

1) రైలు పట్టాలు 2) రోడ్డు 3) నది 4) వాగు

ప్ర. 4 పై సంభాషణలో వేటిని పాటించాలన్నారు? జవాబు : ① ② ③ ④

1) సలహాలు 2) జాగ్రత్తలు 3) ఆలోచనలు 4) నియమాలు

# 12. చిట్టెలుకతో చెలిమి




అడవిలోన సింహ మొకటి
హాయిగా పడుకుంది
ఏదో తన వీపు మీద
కెగిరి నట్టయింది.



పంజాతో దాన్ని పట్టి
పరీక్షగా చూసి
'చంపుతాను–ఎవరు నువ్వు ?'
జవాబివ్వమంది.



చిన్నదాన్ని– చిట్టెలుకను
నిన్ను చూడలేదు
తప్పయింది – నన్ను జాలి
దలచి విడవమంది.



చేతనైన సహాయాన్ని
చేస్తా నెపుడయినా
ఈ తప్పును కాసి నన్ను
విడిచి పెట్టు – అంది.




గజగజ వణకిన ఎలుకను
గర్వంగా చూసి
చిరునవ్వులు చిందిస్తూ
సింహం పలికింది.

CMYK


ఇంత చిన్నదానివి నా
కేమి చేయగలవు?
అయినా విడిచాను నిన్ను
హాయిగ పో – అంది.






కొన్నాళ్ళకు ఆ సింహం
కోనలోన తిరిగి
వేటగాడి వలను చిక్కి
విలవిలలాడింది.

వలలో పడి ఆ సింహం
గిలగిల మంటుంటే
అటు పోయిన ఆ ఎలుక పిల్ల
అయ్యో! అనుకుంది.





ఎలుక వెళ్ళి బిరబిర ఆ
వల త్రాళ్ళను కొరికి
సమయానికి ఆ సింహపు
చెర విడిపించింది.


గర్వపడక స్నేహంగా
కలసి మెలసి ఉంటే
అందరికీ మేలు కలిగి
హాయిగ ఉంటాము.



**వి.సూ.:** విద్యార్థులు తర తమ భేదం లేకుండా ఒకరికొకరు సహాయం చేసుకునే అలవాటును పెంపొందించుకోవాలి.



CMYK



## I. తెలుసుకోండి-నేర్చుకోండి.

**అర్థాలు :**

చెలిమి = స్నేహం;

పంజా = సింహపు కాలు;

కోనలో = అడవిలో; చెర = నిర్బంధము;

విలవిల లాడుట = ప్రాణభయంతో కొట్టుకొనుట;

## II. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.

1) సింహం ఎక్కడ ఉంది ?

2) సింహం మీది కెగిరిన దెవరు ?

3) సింహం ఎందులో చిక్కింది ?

### ఆ) రెండు, మూడు వాక్యాలలో సమాధానములు రాయండి.

1) తనని పట్టుకొన్న సింహంతో చిట్టెలుక ఏమంది?

2) సింహం వలలో ఏ విధంగా చిక్కుకుంది ?

3) సింహాన్ని చిట్టెలుక ఎలా విడిపించింది ?

### ఇ) సరియైన సమాధానం గుర్తించండి.

1) అడవిలో హాయిగా పడుకున్నది.

1) ఏనుగు  2) పులి  3) సింహం  4) ఎలుక

2) ఎలుక సింహానికి చేస్తానన్నది.

1) సహాయం  2) కీడు  3) విందు  4) వేడుక

3) సింహం చిక్కుకున్నది.

1) బోనులో  2) వలలో  3) అడవిలో  4) 'జూ'లో

4) సింహం వల తాళ్ళను కొరికినది.

1) జింక  2) కాకి  3) ఎలుక  4) చిలుక

### ఈ) ఖాళీలను పూరించండి.

1) తప్పయింది - నన్ను ____________ తలచి విడువ మంది


2) చిరునవ్వులు చిందిస్తూ

3) ఎలుక వెళ్ళి బిరబిర ఆ ____________ కొరికింది

4) గర్వపడక స్నేహంగా

____________ పలికింది


____________ ఉండాలి.



## III. భాషను తెలుసు కుందాం.

**అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1) అడవిలో సింహం హాయిగా పడుకుంది.
2) నన్ను జాలి తలచి విడువమంది.
3) చిరునవ్వులు చిందిస్తూ సింహం పలికింది.
4) ఎలుక వెళ్ళి బిరబిర వల త్రాళ్ళను కొరికింది.




**ఆ) కింది వాక్యాలు ఏ రకానికి చెందినవో రాయండి.**

1) సింహం చిట్టెలుకను పట్టుకుంది.
2) సింహాన్ని చూసి ఎలుకపిల్ల అయ్యో! అనుకుంది.
3) ఇంత చిన్నదానివి నాకేమి చేయగలవు ?
4) ఎవరికీ గర్వము తగదు.

**ఇ) గీతగీసిన పదాలు ఏ తరగతికి చెందిన క్రియలో రాయండి.**

1) సింహం పంజాతో ఎలుకను పట్టి పరీక్ష చేసింది?
2) నన్ను జాలి దలచి విడవమంది.
3) సింహం చిరునవ్వులు చిందిస్తూ పలికింది.


**ఇ) అంశాల ఆధారంగా కథను చెప్పండి. తగిన బొమ్మలు వేయండి.**



అడవిలో తాబేలు, కుందేలు స్నేహంగా ఉండటం – పరుగు పందెం – కుందేలు ముందుగా పరుగెత్తడం – కొంత సేపు చెట్టు నీడన విశ్రాంతి – తాబేలు నిదానంగా రావడం – గమ్యం చేరటం – కుందేలు నిద్ర నుంచి లేవడం – ఓటమి – నీతి.

# 13. దీక్ష

ముద్దు ముద్దుగా వచ్చీరాని మాటలు మాట్లాడుతూ గుండ్రంగా కళ్ళు తిప్పుతూ ఇంటిల్లిపాదికీ ఎంతో ఆనందాన్ని కలిగించే రెండేళ్ళ పాపకు భయంకరమైన జ్వరం వచ్చింది. ఆ జ్వరంలో రోజుల తరబడి మత్తుగా.... ఏవేవో కలవరిస్తూ.... తల్లిదండ్రులనూ, డాక్టర్లనూ కూడా ఎంతో కంగారు పెట్టింది. ఒకానొక దశలో ఆమె బతక్కపోవచ్చునని కూడా డాక్టర్లు చెప్పారు. కొన్నాళ్ళకు ఆమె ఆరోగ్యం కుదుటపడింది. కానీ వినికిడి శక్తి, మాట్లాడే శక్తి కోల్పోయింది. గుడ్డిదైపోయింది.




ఆమె తల్లిదండ్రులు ఎంతో విలపించారు. చేయగలిగిందేమీ లేక నిస్సహాయంగా చూస్తుండి పోయారు. కొంత కాలం తర్వాత చెవిటి-మూగ పిల్లలకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుని వద్దకు ఆ పాపని తీసుకెళ్ళారు. ఆయన పాపను పరీక్షించి, "మీ పాప చాలా చురుకైంది. ప్రోత్సహిస్తే తెలివితేటలు అభివృద్ధి చేసుకోగలదు. ఆమెకు అంగవైకల్యం పుట్టుక నుంచి లేదు. కనుక మంచి వైద్యుని సంప్రదిస్తే కనీసం మాట్లాడగలుగుతుంది. అయితే ఎల్లవేళలా ఆమెను అంటిపెట్టుకునే ఉపాధ్యాయుని వుంటే మంచిది" అని సలహా ఇచ్చాడు.



వైద్యుని సలహా ప్రకారం వారు ఓ ఉపాధ్యాయినిని ఏర్పాటు చేశారు. ఆ ఉపాధ్యాయిని సహాయంతో ఆ అమ్మాయి బాగా చదువుకొంది. సహకారగుణం అలవరచుకోవడం ద్వారా అందరినీ ఆకట్టుకోవడం మొదలుపెట్టింది. బ్రెయిల్ లిపిని నేర్చుకుని అనేక పరీక్షల్లో ఉత్తీర్ణురాలైంది. అదే లిపి ద్వారా విరామ సమయంలో అనేక సంగతులనూ, లోక వ్యవహారాలను తెలుసుకొని ఎంతో విజ్ఞానం సంపాదించింది. తన లాంటి గుడ్డివారి సంక్షేమం కోసం పాటుపడాలని దీక్ష బూనింది. కొన్నాళ్ల తరువాత ఆమెకు మాటవచ్చింది. దీంతో ప్రజల్లోకి వెళ్ళి గుడ్డివారి శ్రేయస్సు కోసం పాటుపడవలసినదిగా ప్రసంగాలు చేసింది. అంధుల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిధులు వసూలు చేసింది. ఆమె ప్రసంగాలు ప్రజలకు బాగా నచ్చాయి. 'నేషనల్ లైబ్రరీ ఫర్ బ్లయిండ్'కు అధ్యక్షురాలిగా ఎన్నికై అనేక పుస్తకాలు బ్రెయిల్ లిపిలో అచ్చువేయించింది. అంధుల సంక్షేమానికి అవసరమైన డబ్బు కోసం సినిమాల్లో నటించింది. నాటక ప్రదర్శనలిచ్చింది. అంధులకు జీవితం మీద విశ్వాసం కలిగించింది.



ఆమె ఎవరో కాదు, తను పట్టిన దీక్ష కోసం జీవితాన్నే అర్పించిన హెలెన్ కెల్లర్. అంధుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సేవాపరాయణురాలు.



బ్రెయిల్ లిపి

**I.** **ఆలోచించండి–చెప్పండి.**



1) మీరు ఎప్పుడైనా ఎవరికైనా సహాయం చేశారా?
2) ఎవరిని సంఘసేవకులు అని అంటారు ?
3) మీకు తెలిసిన సంఘసేవకుల పేర్లను చెప్పండి.

**II.** **తెలుసుకోండి–నేర్చుకోండి.**

**అర్థాలు :**

ఇంటిల్లి పాదికీ = ఇంట్లో అందరికీ; వినికిడి శక్తి = వినే శక్తి; విలపించుట = దుఃఖించుట; అంగవైకల్యం = శరీర అవయవాలలో కలుగు లోపము; అలవరచు కోవడం = అలవాటు చేసుకోవటం; విరామసమయం = విశ్రాంతి సమయం; శ్రేయస్సు = క్షేమం; అంధులు = గ్రుడ్డివారు; విశ్వాసం = నమ్మకం; దీక్ష = పట్టుదల; కుదుటపడింది = బాగుపడింది.

**III.** **ఆలోచించండి–చెప్పండి–రాయండి.**

**అ)** **ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.**

1) జ్వరంలో హెలెన్ ఏం చేసేది ?
2) జ్వరం వలన పాప దేన్ని కోల్పోయింది ?
3) హెలెన్ కెల్లర్ అందర్నీ ఏవిధంగా ఆకట్టుకుంది?

**ఆ)** **నాలుగైదు వాక్యాల్లో సమాధానములు రాయండి.**

1) మూగ పిల్లలకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుడు హెలెన్‌ను చూసి ఏం చెప్పాడు ?
2) టీచర్ సహాయంతో పాప ఏమేం నేర్చుకుంది? ఆపాప పేరేంటి ?
3) అంధుల కోసం హెలెన్ ఏఏ కార్యక్రమాలు నిర్వహించింది?

**ఇ)** **సరియైన సమాధానం గుర్తించండి.**

1) పాపకు భయంకరమైన ____________ వచ్చింది.
   1) జ్వరం   2) కల   3) వ్యాధి

2) గుడ్డివారి కోసం పాటుపడాలని ____________ పూనింది.
   1) జాలి   2) దీక్ష   3) ప్రతిజ్ఞ




**IV.** **భాషను తెలుసుకుందాం.**

**అ)** **గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1) ఆమె తల్లిదండ్రులు ఎంతో విలపించారు.
2) ఆమె ప్రసంగాలు ప్రజలకు బాగా నచ్చాయి.
3) పాప చాలా చురుకైనది.

**ఆ)** **కింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించండి.**

1) ముద్దు ముద్దుగా    2) దీక్ష    3) సంక్షేమం

## V. భాషాక్రీడ :

**అంత్యాక్షరి పదాలను కలుపుతూ గీత గీయండి.**


| | | | |
|---|---|---|---|
| దీపం | గడప | కడవ | రంపం |
| పలక | పండుగ | పండు | వరం |

## VI. సృజనాత్మకత.

**అ)** 1) కింది పదాలను ఉపయోగించి కథను చెప్పండి - రాయండి.

శ్రవణ కుమారుడు - వృద్ధ తల్లిదండ్రులు - తీర్థయాత్రలు - కావడి

**ఆ)** 1) తెలుగులో బ్రెయిల్ లిపిని గమనించండి.





JMF6M4


ఉ.సూ: బ్రెయిల్ లిపి పుస్తకం లేదా పేజీని తెచ్చి విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపండి.

CMYK

# లూయీ బ్రెయిల్ (చేవడి పఠనం)



లక్షలాది గ్రుడ్డివారికి 'కంటిచూపు'గా మారిన మహోన్నతుడు 'లూయీ బ్రెయిల్'. చూపు లేకపోవడంతో, ఈ ప్రపంచాన్ని చూడలేని అంధులకు ఉపయోగపడే ఆరు అక్షరాలతో చదవడానికి, రాయడానికి అనువుగా అద్భుతమైన అక్షరాలను రూపొందించిన వ్యక్తి 'బ్రెయిల్'.పైకి ఉబ్బెత్తుగా ఉండి వేలితో తాకుచూ చదవడానికి వీలైన రీతిలో తీర్చిదిద్దిన విధానాన్నే ప్రపంచవ్యాప్తంగా 'బ్రెయిల్ లిపిగా' పరిగణిస్తున్నారు. 1809 జనవరి 4న ఫ్రాన్స్ దేశంలోని పారిస్‌క్రూవే అనే గ్రామంలో జన్మించాడు.





బ్రెయిల్ ప్రమాదవశాత్తు చిన్నతనంలోనే చూపు కోల్పోయి పూర్తిగా అంధుడయ్యాడు. అయినా విద్యపై మక్కువతో అక్కతో పాఠశాలకు వెళ్ళేవాడు. బ్రెయిల్ ఆసక్తిని గమనించిన తండ్రి చిన్నమేకులను చెక్కపై అక్షరాలుగా గుచ్చి లూయీ చేతులతో తడిమి చదివించేవాడు. బ్రెయిల్ గ్రహణశక్తికి మెచ్చిన ఉపాధ్యాయుల చొరవతో స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం ఆయన జీవితాన్నే మలుపుతిప్పింది. 17 సంవత్సరాలకే లూయీ తాను చదివిన పాఠశాలలోనే ఉపాధ్యాయుడుగా చేరాడు. ఛార్లియస్ బార్బియన్ అనే సైనికాధికారి పరిచయంతో సైనికులు రాత్రిపూట సమాచారాన్ని తెలుసుకునేందుకు ఉపయోగించే 12 ఉబ్బెత్తు చుక్కలతో కూడిన పద్ధతిని బ్రెయిల్ తెలుసుకున్నాడు. అదే పద్ధతిలో అంధులకు కూడా ప్రత్యేక లిపిని తయారు చేయటం ప్రారంభించాడు. అదే ఆరు చుక్కలతో తయారైనదే బ్రెయిల్ లిపి. దీన్నే మరింత మెరుగుపరుస్తూ లెక్కల అభ్యాసానికి, సంగీతాన్ని నేర్చుకోవడానికి కూడా అనువుగా చేశాడు. అది ఊహించని ఫలితాలను సాధించింది. లూయీ బ్రెయిల్ 1852 జనవరి 6న తుది శ్వాస విడిచారు.

65




CMYK

# 14. డుబుక్.. డుబుక్ - బుడుక్... బుడుక్




ఏటిగట్టు మీదనున్న
మేటిరేగి చెట్టునున్న
పళ్ళు మగ్గి ఒక్కొక్కటి
భళ్ళున పడు నీటిలోన

డుబుక్ – డుబుక్!
బుడుక్ – బుడుక్!




చెట్టు కొమ్మ మీదనున్న
చిట్టి కోతి చూచుచుండ
పండ్లురాలి పడిపోవగ
వంతగుండె 'అరెరే'యని–

డుబుక్ – డుబుక్!
బుడుక్ – బుడుక్!




తినవలసిన పండ్ల నిట్టు
మునుగ నీట రాల్చు చెట్టు
కింత బుద్ధి లేద దేమి
యంచు కోతి కినుక జెందె–

డుబుక్ – డుబుక్!
బుడుక్ – బుడుక్!



చెట్టు కొమ్మ నట్టె బట్టి
కొట్టి వేగ నూపివేయ
కొమ్మనున్న పండ్లు రాలి
కొమ్మ బోసి పోయెనంత


డుబుక్ – డుబుక్!
బుడుక్ – బుడుక్!



66

ఉన్న పండ్లు ఊడిపోయి
కన్ను లెదుట నీట మునుగ
కన్ను దెరచి కలవరపడె
ఉన్నవియును పోయెనంచు

డుబుక్ – డుబుక్!
బుడుక్ – బుడుక్!







కాయ పండి రాలిపోవు
కాలమిచ్చు తీర్పు అదియె
ప్రకృతి గుణమును గానక
వికృతిగా దలచరాదు

డుబుక్ – డుబుక్!
బుడుక్ – బుడుక్!

ఒడలెరుగని కోపంబున
చెడుపని చేసిన కోతి
తన కోపమె శత్రువాయె
నని ఏడువ కంటినీరు
ఏటబడియె – బొట్టు బొట్టు

డుబుక్ – డుబుక్!
బుడుక్ – బుడుక్!



## I. సంభాషించండి-వినండి-చెప్పండి.

1) చెట్లను ఎక్కగల జంతువులు ఏవి?
2) పూలు సామాన్యంగా ఏ విధంగా మార్పులను పొందుతాయి ?
3) ఏయే కాలాలలో ప్రకృతి ఏ విధంగా మార్పును పొందుతుందో తెలియచేయండి.

## II. తెలుసుకోండి-నేర్చుకోండి.

**అర్థాలు :**

మేటి = శ్రేష్టమైన; మగ్గి = బాగాపండి; భళ్ళున = ఒక్కసారిగా; కినుక = కోపము; కలవరపడె = దుఃఖించెను; వికృతిగా = తప్పుగా; తలచరాదు = అనుకోరాదు; గుణము = స్వభావము; ఏటబడియె = ప్రవాహంలో పడెను; బోసిపోయె = ఏమి లేకుండా పోయె, కళలేకుండా పోయె;

## III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) సరియైన సమాధానం గుర్తించి రాయండి.

1) ఏటి గట్టున ఉన్న చెట్టు ____________
   అ) రావి చెట్టు   ఆ) మామిడి చెట్టు
   ఇ) రేగు చెట్టు   ఈ) కొబ్బరి చెట్టు
2) పండ్లు రాలి నీట మునగ కోపించినది ____________
   అ) చెట్టు   ఆ) పక్షి
   ఇ) కోతి   ఈ) మొసలి
3) పండ్లన్నీ రాలిపడటానికి కారణం ____________
   అ) గాలి రావటం   ఆ) కోతి చెట్టు కొమ్మ ఊపటం.
   ఇ) రాళ్ళతో కొట్టడం   ఈ) వాన కురవటం
4) తన కోపమే తనకు ____________
   అ) రక్ష   ఆ) మిత్రుడు.
   ఇ) బాంధవుడు   ఈ) శత్రువు

### ఆ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.


1) మగ్గిన రేగుపండ్లు ఎందులో పడ్డాయి ?
2) చెట్టుకు బుద్ధి లేదని కోతి ఎందుకు అనుకుంది ?
3) చెట్టు మీద అలిగిన కోతి ఏం చేసింది ?

### ఇ) మూడు నాలుగు వాక్యాల్లో సమాధానములు రాయండి.

1) చెట్టుపైనున్న కోతి ఏమి చూసి విచారించింది ?
2) చెట్టు మీద పండ్లన్నీ రాలిపోవడానికి కారణం ఏమిటి ?
3) తన కోపమె తన శత్రువు అని ఎట్లు చెప్పగలవు?

## ఈ) ఖాళీలు పూరించండి.

1. పళ్ళు మగ్గి ఒక్కొక్కటి ____________ పడు నీటిలోన
2. తినవలసిన పండ్ల నిట్టు ____________ రాల్చు చెట్టు
3. కాయ పండి రాలిపోవు కాలమిచ్చు ____________ అదియె



## IV. భాషను తెలుసుకుందాం.

### అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) పళ్ళు మగ్గి భళ్ళున పడు నీటిలోన
2) పండ్ల నిట్టు మునుగ నీట రాల్చు చెట్టు
3) కన్ను దెరచి కలవరపడె
4) తన కోపమె శత్రువాయె

### ఆ) వ్యతిరేక పదాలు రాయండి.

1) మీద x ____________ 2) మునుగుట x ____________
3) తెరచుట x ____________

### ఇ) వచనము మార్చి రాయండి.

1) పండు = పండ్లు 2) గట్టు = ____________
3) కొమ్మ = ____________ 4) కన్ను = ____________
5) కాయ = ____________

### ఈ) కింద వాక్యాలు ఏ తరగతికి చెందిన వాక్యాలో రాయండి.

1) ఏటి గట్టు మీద రేగు చెట్టు ఉన్నది.
2) 'అరెరే!' రేగు పండ్లన్ని నీళ్ళలో పడిపోవుచున్నవే.
3) రేగు చెట్టుకు బుద్ధిలేదు.
4) రేగుపండ్లు రాలి ఎచట పడుచున్నవి?

### ఉ) కింది పట్టికను చూసి అర్థవంతమైన వాక్యాలను రాయండి.



| | | |
|---|---|---|
| 1. పండ్ల | కి | బుద్ధి లేదేమి |
| 2. చెట్టు | ను | పడెను |
| 3. కంటి నీరు యేటి | లో | నీట రాల్చు చెట్టు |



### ఊ) నానార్థాలు :

1) పళ్ళు = చెట్ల పళ్ళు, నోటిలో ఉండే పళ్ళు
2) కొమ్మ = స్త్రీ, చెట్టు కొమ్మ

JHP2NR


## V. సృజనాత్మకత.

1) ఏ కాలంలో ఏ పండ్లు వస్తాయో తెలిసికొని, ఏవేని 5 పండ్లను గురించి రాయండి.
2) కోపము వలన ఎవరెవరు ఎలా నష్ట పోయారో మీరు గమనించిన సంఘటనలను చెప్పండి.

# 15. సంకల్పం


నాలుగవ మెట్టు

కటక్‌లో ఒక బాలుడు బళ్ళో చదువుకోటానికి వెళ్ళుతూ ఉండేవాడు. త్రోవలో ప్రతిరోజూ చెట్టు కింద ముడుచుకొని కూర్చున్న వృద్ధురాలిని చూస్తుండేవాడు. ఒక రోజున అతనికి ఆ వృద్ధురాలి వద్దకు వెళ్ళాలనిపించింది. ఏదో అంతర్వాణి అతనిని ప్రేరేపించింది. బాలుడు ఆ వృద్ధురాలిని – 'అవ్వా! బువ్వ తింటావా!' అని అడిగాడు. వృద్ధురాలు తలూపింది. 'తింటాను' అని చెప్పింది. బాలుడు తనతో ఒక డబ్బాలో భోజనం తీసుకొని వెళుతుం డేవాడు. అతడు తన భోజనం అంతా ఆమెకు ఇచ్చివేశాడు. తాను ఆకలితో ఉన్నాడు. అప్పటి



నుండి ఆ బాలుడు తన డబ్బాలో వృద్ధురాలి కొరకు కూడా భోజనం తెస్తుండేవాడు. ఇది అతని దినచర్య అయిపోయింది. బళ్ళోకి వెళ్ళేటప్పుడు వృద్ధురాలికి భోజనం పెట్టేవాడు. ఆ అవ్వ ఆశీర్వదిస్తుంటే బాలునికి ఎంతో ఆనందం కలుగుతుండేది. ఆ ఆనందాన్ని వర్ణించ తరం కాదు.


ఒకనాటి రాత్రి భయంకరమైన తుఫాను వచ్చింది. వర్షము, తుఫాను కారణంగా బాలుడు బళ్ళోకి వెళ్ళలేకపోయాడు. ఇంట్లో అతని మనస్సు అంతా అవ్వ మీదనే ఉంది. ఆ రోజంతా అతడు విచారంగా ఉన్నాడు. మూడు రోజుల తర్వాత బళ్ళోకి వెళ్ళాడు. త్రోవలో అక్కడికి వెళ్ళి చూస్తే చెట్టు లేదు. అవ్వ కూడా లేదు. అతనికి పిడుగు పడినట్లైంది. అతడు వెనుకకు తిరిగి ఇంటికి వెళ్ళాడు. ప్రక్క మీద బోరగిల పడిపోయినాడు. తల్లి అడిగితే



అతడు విషయమంతా చెప్పాడు. తల్లి ఇలా అన్నది – ''బాబూ! అలాంటి నిస్సహాయులైన అభాగినులు ఎందరో ఈ దేశంలో పడి ఉన్నారు. ఈ దేశం బానిస దేశంగా ఉన్నంత కాలం ఈ దుస్థితి తప్పదు''. ఆనాడే ఆ బాలుడు మనస్సులో సంకల్పం చేసుకున్నాడు.

'నేను ఈ దేశానికి స్వాతంత్ర్యము తీసుకొని వస్తాను. భారతమాత దాస్య శృంఖలాలను త్రెంచివేస్తాను' దేశం యొక్క బంగారు భవిష్యత్తును గూర్చి కలలు కంటూ ఆ బాలుడు నిద్రించాడు. ఆ బాలుడే సుభాష్ చంద్ర బోస్ పేరుతో ప్రసిద్ధికెక్కాడు.





నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23న కటక్‌లో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు ప్రభావతీదేవి, జానకీనాథ్‌లు. బోసుకి చిన్నతనం నుండి తల్లితో చాలా అనుబంధం వుండేది. పై చదువుల కోసం కలకత్తాకు వెళ్ళిన బోసును అరవింద ఘోష్ పుస్తకాలు చాలా ప్రభావితం చేసాయి. అప్పటినుండి అతనికి సంఘసేవపై మక్కువ ఏర్పడింది. అదే ఆ తర్వాత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి దోహదం చేసింది. ఆయన 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను స్థాపించాడు. **''జై హింద్''** నినాదంతో ఆంగ్లేయులపై స్వాతంత్ర్య పోరాటం సాగించాడు.

## I. సంభాషించండి-వినండి-చెప్పండి.

1) దినచర్య అంటే ఏమిటి? మీ దినచర్యను గురించి నాలుగు వాక్యాలు చెప్పండి.
2) నీవెప్పుడైనా తుఫాను చూశావా? తుఫాను వచ్చినపుడు ఎలా వుంటుందో నీ స్నేహితునితో సంభాషించు.
3) వర్షంలో నీ మిత్రుడు ఏయే ఆటలు ఆడుకుంటాడో తెలుసుకో. కాగితం పడవలు తయారు చెయ్యి.
4) స్వాతంత్ర్యము అంటే ఏమిటి? స్వాతంత్ర్య దినోత్సవం ఎప్పుడు చేసుకుంటారు ?

## II. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) సరియైన సమాధానం గుర్తించి రాయండి.

1) బాలుడు బడికి వెళుతూ ప్రతి రోజూ చూస్తున్నది ___________
అ) పావురాలను ఆ) నెమలిని
ఇ) వృద్ధురాలిని ఈ) బిక్షగాడిని

2) బాలుడు వృద్ధురాలి కోసం రోజూ డబ్బాలో తెచ్చినది ___________
అ) అటుకులు ఆ) భోజనం
ఇ) పండ్లు ఈ) రొట్టెలు

3) బాలుడు బడికి వెళ్ళలేకపోవటానికి కారణం ___________
అ) జ్వరం రావటం ఆ) నిద్ర పోవటం
ఇ) బస్సు రాకపోవటం ఈ) తుఫాను రావటం

4) 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను స్థాపించినది ___________
అ) గాంధీజీ ఆ) నేతాజీ
ఇ) తిలక్ ఈ) శాస్త్రీజీ

### ఆ) ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1) బడికి వెళ్ళే త్రోవలో బాలుడు ఎవరిని చూశాడు ?
2) బాలుడు వృద్ధురాలిని ఏమని అడిగాడు ?
3) ఎందువల్ల బాలుడు విచారంగా ఉన్నాడు ?
4) దేశ స్వాతంత్ర్యం కోసం శ్రమించిన ఆ బాలుని పేరేమి ?
5) నేతాజీ తల్లిదండ్రుల పేర్లేమి ?

### ఇ) మూడు, నాలుగు వాక్యాల్లో సమాధానములు రాయండి.

1) బాలుని దినచర్య గురించి రాయండి.
2) బాలుడు తన తల్లితో జరిపిన సంభాషణ మీ సొంతవాక్యాల్లో రాయండి.
3) బాలుడు మనస్సులో చేసుకున్న సంకల్పం ఏమిటి ?

### ఈ) ఖాళీలను పూరించండి.

1) ఒక రోజున అతనికి ___________ వద్దకు వెళ్ళాలనిపించింది.
2) బళ్ళోకి వెళ్ళేటప్పుడు వృద్ధురాలికి ___________ పెట్టేవాడు.
3) ఒక రోజు రాత్రి ___________ తుఫాను వచ్చింది.

72

4) నిస్సహాయులైన ____________ ఎందరో ఈ దేశంలో ఉన్నారు.
5) నేను ఈ దేశానికి ____________ తీసుకొనివస్తాను.
6) బోస్ ____________ ను స్థాపించాడు.

**ఉ) కింది పదాలకు అర్థాలను తెలిసికొని రాయండి.**

1) వృద్ధురాలు 2) దినచర్య 3) నిస్సహాయులు
4) దుస్థితి 5) దాస్యశృంఖలాలు




## III. భాషను తెలుసుకుందాం.

**అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1) చెట్టు కింద ముడుచుకొని కూర్చున్న వృద్ధురాలిని చూస్తూ వుండేవాడు.
2) వృద్ధురాలు తలూపింది.
3) అతడు భోజనం అంతా ఆమెకు ఇచ్చేశాడు.
4) ఒకనాటి రాత్రి భయంకరమైన తుఫాను వచ్చింది.
5) బంగారు భవిష్యత్తు గురించి కలలు కంటూ నిద్రించాడు.

**ఆ) పర్యాయ పదాన్ని రాయండి.**

1) తల్లి = ____________ 2) బడి = ____________
3) బాలుడు = ____________

**ఇ) కింది వాక్యాలు ఏ కాలానికి చెందినవో రాయండి.**

1) నేను ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని వస్తాను.
2) తల్లి అడిగితే అతను విషయమంతా చెప్పాడు.
3) బాలుడు బడికి వెళ్ళుచున్నాడు.



**ఈ) కింది వాక్యాలు ఏ తరగతికి చెందిన వాక్యాలో రాయండి.**

1) చెట్టు కింద ముడుచుకొని కూర్చున్న వృద్ధురాలిని చూస్తుండేవాడు.
2) రాత్రి భయంకరమైన తుఫాను వచ్చింది.
3) బాలుడు కలలుకంటూ నిద్రించాడు.

**ఉ) ఉక్తలేఖనము :**

1) వృద్ధురాలిని చూస్తుండేవాడు.
2) అవ్వా! బువ్వ తింటావా?
3) బోసుకు ఎందుకు పిడుగు పడినట్లైంది.

## IV. సృజనాత్మకత.

1) నీవు వృద్ధులకు ఎప్పుడైనా సాయం చేశావా?
2) మీరు మిత్రునకు చేసిన సహాయం గురించి ఐదు వాక్యాలు రాయండి.
3) పాఠంలోని మొదటి పరిచ్ఛేదాన్ని చదివి కొన్ని ప్రశ్నలను రాయండి.

JMUB2H

**ఉ.సూ.:** విద్యార్థులు మరి కొందరు దేశనాయకుల వివరాలు సేకరించేలా చేయాలి.

# 16. భారతకోకిల



స్త్రీలలో చక్కగా పాడేవారు ఉన్నారు. కవిత్వం రాసేవారు ఉన్నారు. అనేక భాషలు మాట్లాడే వారు ఉన్నారు. దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడినవారు ఉన్నారు. ఇతరుల హక్కుల కొరకై పోరాడిన వారు ఉన్నారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కొక్క దాంట్లో గొప్ప వారు. కానీ ఇన్ని గుణాలు ఒక్కరిలోనే ఉన్న వారు ఎవరు అంటే ఆవిడే సరోజినీ దేవి.

సరోజినీ దేవి బెంగాలీ కుటుంబానికి చెందినవారు. ఈమె ఫిబ్రవరి 13, 1879వ సంవత్సరంలో హైదరాబాద్ నందు జన్మించింది. తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ, తల్లి వరదసుందరీదేవి. అఘోరనాథ్‌గారు గొప్ప పండితుడు, విద్యావేత్త. ఆయన హైదరాబాద్‌లో ఉపాధ్యాయునిగా పనిచేశారు. ఆయన చిన్నతనం నుండే సరోజినీ దేవికి దేశభక్తిని ప్రబోధించారు.

సరోజినీ దేవి చిన్నతనం నుండే కవితారచనలపై ఆసక్తిని చూపేది. తండ్రి ఆమె కవితారచన లను ప్రోత్సహించారు. 13 సంవత్సరాలకే 1300 పంక్తుల కవితను రాసింది. ఆమె కవితలను నిజాం నవాబు మెచ్చుకున్నారు. విదేశాలలో చదువుకొనుటకు ఉపకారవేతనం కూడా మంజూరు చేశారు.

హైదరాబాద్ నివాసియైన డాక్టరు ముత్యాల గోవింద రాజులు నాయుడుగారితో 1898వ సంవత్సరంలో సరోజినీ దేవి వివాహం జరిగింది. ఆనాటి నుండి ఆమె పేరు సరోజినీ నాయుడుగా మారింది. ఆ వివాహంతో ఆమె తెలుగింటి కోడలైంది.

1905వ సంవత్సరం నుండి భారత జాతీయ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నది. సరోజినీ నాయుడు తన కవితలతో, ఉపన్యాసాలతో ప్రజలందరిలో దేశాభిమానాన్ని పెంపొందింపచేసింది. సభలో ఆమె గొంతెత్తి ప్రసంగిస్తూ ఉంటే ఆమె స్వరంలోని ధ్వని శ్రోతలకు కోకిల గానంలా ఉండేది. అందుకే ఆమెను 'భారత కోకిల' అని అనేవారట. ప్రముఖ దేశభక్తుడైన శ్రీ గోపాల కృష్ణ గోఖలేగారు ఆమె కవితలను విని ప్రోత్సహించారు. మహాత్మాగాంధీ గారితో సరోజినీ నాయుడికి పరిచయం అయింది. గాంధీజీ నిర్వహించిన సహాయ నిరాకరణోద్యమంలోను, దండి యాత్రలోను చురుకుగా పాల్గొన్నది. ఆమె ఉప్పుసత్యాగ్రహ నిర్వహణలో స్త్రీలను ఉత్సాహపరచింది. జైలు

శిక్షను కూడా అనుభవించింది. సరోజినీ నాయుడు మహిళల హక్కుల కోసం పోరాడింది. హిందూ, ముస్లింల ఐక్యత కొరకు కృషి చేసింది. అందరూ ఐక్యతతో మహాత్ముని అడుగుజాడలలో నడవాలని బోధించింది.

1947 ఆగస్టు 15వ తేదీన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. తదనంతరం ఉత్తర ప్రదేశ్‌కు గవర్నరుగా సరోజినీ నాయుడు నియమింపబడింది. స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరుగా సరోజినీ నాయుడు చరిత్రకెక్కింది.

1949వ సంవత్సరంలో సరోజినీ నాయుడు అస్వస్థతకు గురైంది. వైద్యులు ఎంతగానో ఆమె ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని ప్రయత్నించారు. కానీ 1949 మార్చి 2వ తేదీన తుదిశ్వాస విడిచింది.



## I. వినండి-చెప్పండి.

1) కోకిల పేరు విన్నావా ? కోకిల దేనికి ప్రసిద్ధి ?
2) భారత కోకిల అంటే అర్థం ఏమిటి ?
3) 'కాకి-కోకిల' వీటి భేదం ఏంటి ?
4) మీకు నచ్చిన స్త్రీల పేర్లు చెప్పి వాళ్ళు దేనిలో ప్రసిద్ధులో చెప్పండి.
   ఉదా: రాణి రుద్రమ దేవి - మదర్ థెరిసా- సావిత్రీ బాయి ఫులే
5) మీకు తెలిసిన దేశ భక్తి గేయాన్ని చెప్పండి.

## II. తెలుసుకోండి-నేర్చుకోండి.

**అర్థాలు :**

సహాయ నిరాకరణ = ప్రభుత్వముతో సహకరించుటకు అంగీకరించక పోవుట

ఐక్యత = అందరు కలిసిమెలిసి యుండుట.

## III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.

1) సరోజినీ దేవి ఎప్పుడు, ఎక్కడ జన్మించారు ?
2) సరోజినీ దేవికి దేశభక్తి ఏ విధంగా అలవడింది ?
3) సరోజినీ దేవి ఏ రాష్ట్రానికి గవర్నరుగా నియమింపబడినది?

### ఆ) నాలుగైదు వాక్యాల్లో సమాధానములు రాయండి.

1) సరోజినీదేవిని భారత కోకిల అని ఎందుకు అనేవారు ?
2) స్వాతంత్ర్యోద్యమములో సరోజినీదేవి ఏ విధంగా కృషి చేసింది?



75

**ఇ) సరియైన పదాన్ని ఎన్నుకొని వాక్యరూపంలో తిరిగి రాయండి.**

1) సరోజినీదేవి చిన్నతనం నుండే దీనిపై ఆసక్తి చూపేది.
   1) పద్యరచనపై  2) కవితారచనపై  3) గేయరచనపై

2) ఉప్పు సత్యాగ్రహ నిర్వహణలో సరోజినీదేవి వీరిని ఉత్సాహపరిచింది.
   1) పురుషులను  2) స్త్రీలను  3) బాలలను

3) వీరి హక్కుల కోసం సరోజినీ నాయుడు పోరాడింది.
   1) మహిళల  2) కార్మికుల  3) బాలల




## IV. భాషను తెలుసుకుందాం.

**అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1) సరోజినీదేవి 1879 వ సంవత్సరం ఫిబ్రవరి 13న జన్మించింది.
2) ఈమె తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ.
3) ఈమె 'దండి' యాత్రలో చురుకుగా పాల్గొన్నది.

**ఆ) కింది వాక్యాలు ఏ రకమునకు చెందినవో రాయండి.**

1) ఆమె కవితలను నిజాం నవాబు మెచ్చుకొన్నారు.
2) కోకిలను చూశావా ?

**ఇ) కింది పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించండి.**

1) దేశభక్తి  2) అభిమానము  3) మెరుగుపరచు

**ఈ) జతపరచండి:**

| | |
|---|---|
| క్రియ | వరదసుందరీ దేవి |
| సర్వనామం | రాసింది |
| అవ్యయం | చురుకుగా |
| విశేషణము | అయ్యో! |
| నామవాచకము | ఈయన |



**ఉ) దోషరహిత పదానికి ☑ గుర్తు పెట్టండి.**

1) ☑ ప్రముఖులు  ☐ ప్రముకులు  ☐ పముఖులు
2) ☐ స్వతంత్ర్యము  ☐ స్వాంత్ర్యము  ☐ స్వాతంత్ర్యము
3) ☐ క్రుషి  ☐ కృసి  ☐ కృషి
4) ☐ నిర్యహణ  ☐ నిర్వహణ  ☐ నిర్వహన

**ఊ) కింది పట్టికను చూసి వాక్యాలు రాయండి.**

| | | |
|---|---|---|
| 1. ఇతరుల హక్కుల | కి | ప్రబోధించారు. |
| 2. ఆయన సరోజినీదేవికి దేశభక్తి | లో | సరోజినీదేవి చురుగ్గా పాల్గొన్నది. |
| 3. నాయుడుగారి | కొరకు | 1898 సంవత్సరం వివాహమయ్యింది. |
| 4. దండి యాత్ర | తో | ఘనంగా వీడ్కోలిచ్చారు. |
| 5. ఆ సమరయోధురాలి | ని | పోరాడిన వారున్నారు. |

## V. ప్రాజెక్టుపని

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనిన కొందరు దేశ నాయకుల చిత్రాలను సేకరించి పుస్తకంలో అతికించండి. ఒక్కొక్కరి గురించి నాలుగైదు వాక్యాలు రాయండి.





77

# 17. పద్యతోరణం

**ఉపాధ్యాయుడు** : పిల్లలూ! మీరందరూ వేమన శతక పద్యాలను వాటి అర్థాలను చక్కగా నేర్చుకొని వచ్చారు కదా! ఇప్పుడు మనం **'పద్యతోరణం'** ప్రారంభిద్దాం. పద్యతోరణం అంటే ఒకరి తరువాత ఒకరు ఒకపద్యం చెప్పి దాని అర్థం చెప్పాలి! సరేనా!

**విద్యార్థులు** : అలాగే సార్!

**ఉపా** : వినోద్! నువ్వు ప్రారంభించు.



**వినోద్** : అనగననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగతినగ వేము తీయనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ

**భావము :** పాడగా, పాడగా రాగం మధుర మగును. తినగా తినగా వేప తీయగా అనిపించును. అదే విధంగా సాధన చేయుట వలన ఈ భూమి మీద ఎంతటి కార్యమునైనా సాధింపవచ్చును. అని కవి తెలిపిరి



**డేవిడ్ :** అల్పుడెపుడు పల్కు నాడంబరము గాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ.

**భావము :** అల్పబుద్ధి కలవాడు లేనిపోని డాంబికాలు పలుకుతాడు ఉత్తముడు మాత్రం తన గొప్పదనాన్ని దాచి అందరితో మధురంగా మాట్లాడుతాడు. ఎలాగంటే తక్కువ విలువగల కంచు ఎక్కువ ధ్వని చేయును. ఎక్కువ విలువగల బంగారం తక్కువ శబ్దము చేయును కదా! అని కవి తెలిపిరి.

78

**సమీర :** వేరు పురుగు చేరి వృక్షంబు చెఱచును
చీడపురుగు జేరి చెట్టు జెఱచు
కుత్సితుండు చేరి గుణవంతు జెఱచురా
విశ్వదాభిరామ వినుర వేమ.



**భావము:** వేరును ఆశ్రయించిన పురుగు వృక్షమును నశింపచేయును. ఆకులను ఆశ్రయించిన చీడపురుగు చెట్టును పాడుచేయును. అదేవిధంగా దుర్మార్గుడు గుణవంతుని కలిసిన అతనిని కూడా నాశనము చేయును అని కవి తెలిపిరి.




**సువర్ణ :** అనువుగాని చోట నధికుల మనరాదు
కొంచెమైన నదియు గొదువగాదు
కొండ యద్ద మందు గొంచెమై యుండదా
విశ్వదాభిరామ వినుర వేమ.

**భావము:** మనకు అనుకూలములేని చోట నేను గొప్ప వాడినని డాంబికాలు పోవటం తగదు. ఒదిగి ఉన్నంత మాత్రమున గొప్పతనము తగ్గిపోదు. కొండను అద్దములో చూసినపుడు చిన్నదిగానే కనిపిస్తుంది కదా! అయినా అది గొప్పది కాకుండా పోతుందా! అని కవి తెలిపిరి.

**ఉపాధ్యాయుడు :** శభాష్! మీరందరూ పద్యాలను, వాటి అర్థాలను చాలా చక్కగా చెప్పారు. మనం ఇలాగే మరికొన్ని కార్యక్రమాలను జరుపుకొందాం.

## I. సంభాషించండి–వినండి–చెప్పండి.

1) వేపరుచి ఏమిటి? అలాంటి రుచి కలిగిన మరికొన్నింటి పేర్లు చెప్పండి.
2) అల్పుడు అని ఎవరిని అంటారు ?
3) వృక్షమునకు ఆధారమేది?



## II. తెలుసుకోండి–నేర్చుకోండి.

**అర్థాలు :**

అనగ + అనగ + రాగము = పాడగా పాడగా రాగము; అతిశయిల్లుచునుండు = బాగుండును; తినగ తినగ = తరచుగా తినుట వలన; వేము = వేపచిగురు; సాధనమున = ప్రయత్నించుట వలన; సమకూరు = ఫలవంతమగును; ధరలోన = భూమిలోన; ఆడంబరముగా = దర్పముగా; సజ్జనుడు = మంచివాడు, ఉత్తముడు; కనకము = బంగారం; చెఱచును = నశింప చేయును; కుత్సితుండు = దుర్మార్గుడు; గుణవంతుడు = మంచి గుణములు కలవాడు; అనువుగాని చోట = మనకు అనుకూలములేని చోట; అధికులము = గొప్పవారము; కొదువ గాదు = తక్కువ గాదు; కొంచెమై = చిన్నదిగా; ఉండదా = కనిపిస్తుంది కాదా!

## III. ఆలోచించండి–చెప్పండి–రాయండి.

**అ) పద్యాల ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానములు నాలుగు పర్యాయాలు ఇవ్వడం జరిగింది. సరియైన సమాధానము యొక్క క్రమ సంఖ్యను ఉదాహరణలో చూపిన విధంగా 'నలుపు/నీలం' చేయండి.**

ఉదా: తినగా తినగా తియ్యగావుండేది ________ జవాబు : (1) (2) ● (4)

1) కాకర 2) నిమ్మ 3) వేప 4) చింత

1. సాధనమున పనులు సమకూరు ________ జవాబు : (1) (2) (3) (4)

1) కలలోన 2) అంబరములోన 3) వలలోన 4) ధరలోన

2. అల్పుడెపుడు పల్కు ________ జవాబు: (1) (2) (3) (4)

1) ఆడంబరముగా 2) నిజంగా 3) సత్యంగా 4) ఏదీకాదు

3. సజ్జనుడు పల్కునది ________ జవాబు: (1) (2) (3) (4)

1) సంతోషంగా 2) చల్లగాను 3) పరుషముగా 4) వివరముగా

4. గుణవంతుని చెఱచువాడు ________ జవాబు: (1) (2) (3) (4)

1) సజ్జనుడు 2) మిత్రుడు 3) కుత్సితుండు 4) బలవంతుడు

5. పై పద్యాలు చెప్పిన కవి ________ జవాబు : (1) (2) (3) (4)

1) తిక్కన 2) వేమన 3) ఎఱ్ఱన 4) సోమన

CMYK

## ఆ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.

1) పనులు ఎప్పుడు సమకూరుతాయి?
2) ఎవరు డాంబికాలు పలుకుతారు?
3) చెట్టును పాడు చేయునది ఏది?
4) కొండ అద్దమందు ఎలా కనిపిస్తుంది?

## ఇ) మూడు, నాలుగు వాక్యాల్లో సమాధానములు రాయండి.

1) సాధన వలననే పనులు సమకూరుతాయని ఎట్లు చెప్పగలవు?
2) ఉత్తముని గుణము ఎట్లుండునని కవి ఉదహరించెను?
3) దుర్మార్గుడు సజ్జనుని చెడగొట్టునని ఎట్లు చెప్పగలవు?

## ఈ) ఖాళీలను పూరించండి.

1) సాధనమున పనులు ______________ ధరలోన
2) కంచుమ్రోగునట్లు ______________ మ్రోగునా?
3) వేరు పురుగు జేరి ______________ చెఱచురా.
4) కొండ అద్ద మందు ______________ యుండదా?



## ఉ) కింది పద్యాలను పూరింపుము.

1) అనగననగ ______________
______________
______________
______________ వినుర వేమ

2) వేరుపురుగు ______________
______________
______________
______________ వినుర వేమ

## IV. భాషను తెలుసుకుందాం.

## అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) సజ్జనుండు పల్కు చల్లగాను.
2) చీడ పురుగు చేరి చెట్టు చెఱచు.
3) కొండ అద్ద మందు కొంచెమై ఉండదా.

## ఆ) వ్యతిరేక పదాలు రాయండి.

1) సజ్జనుడు x ______________ 2) కుత్సితుండు x ______________
3) అధికులు x ______________ 4) కొంచెము x ______________



81
CMYK

**ఇ) గీతగీసిన పదాలు ఏ వాచకానికి చెందినవో రాయండి.**







1) సజ్జనుండు పల్కు చల్లగాను.
2) చీడ పురుగు చేరి చెట్టు చెఱచు.
3) కుత్సితుండు జేరి గుణవంతు చెఱచురా.
4) కొండ అద్దమందు కొంచమై యుండదా.

**ఈ) కింది పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించండి.**

1) సమకూరు 2) ఆడంబరము 3) కుత్సితుండు 4) అధికులు 5) కొదువ.

## V. సృజనాత్మకత

1) సుమతీ శతక పద్యాలను ఐదింటిని నేర్చుకోండి.
2) శతకము అంటే ఏమిటి? శతక లక్షణాలను గురించి తెలుసుకోండి.
3) కింది వాటి పేర్లను రాయండి.


________ ________ ________ ________

4) కింది ఆటల్ని ఆడండి. పాటల్ని పూరించండి.





చెమ్మ చెక్క చారడేసి మొగ్గ!
అట్లు పోయంగా ఆరగించంగా!
రత్నాల చెమ్మ చెక్క రంగులేయంగా!
ముత్యాల చెమ్మ చెక్క ముగ్గులేయంగా!

గుడుగుడు గుంజం – గుండేరాగం
పాముల పట్నం – పడిగేరాగం
అప్పుల్రాజు గుర్రం – ఆడుకోబోతే
పేపే గుర్రం – పెళ్ళికి బోతే

ఒప్పుల కుప్పా ఒయ్యారిభామా
సన్న బియ్యం ఛాయాపప్పు
పాలునెయ్యి పాయసం పొయ్యి
చెన్నాపట్నం – చెరుకు ముక్క


82

# 18. ఉపాయం



కలసి మెలసి చిన్న పిల్లలు
ఆడుచుండిరి ఆటలెన్నో
ఎండ వేడి ముదరగా
ఎండె వారి గొంతులు.

నీరు తాగ నూతి కడకు
వారు వచ్చి చేరిరి
'చేద' లేక నూతి వద్ద
చుట్టు కలయ చూచిరి.



అంతలోన బాలుడొకడు
సుంత మెదడుకు పదును పెట్టె
చెంత తాటి కమ్మ దెచ్చి
చేద నిట్టె కట్టి చూపె.

తలకు చుట్టుకున్న గుడ్డ
తాడులాగ చేసెను
చేదవేసి నీరు తోడి
చెలుల దాహము తీర్చె.



"ఉపాయముంటే ఊళ్ళేలొచ్చు!"

## I. సంభాషించండి-వినండి-చెప్పండి.

1) దాహమేసిన కాకి కథ నీకు తెలుసా? మిత్రులతో సంభాషించండి.
2) కింది తరగతిలో చదువుకున్న మూడు చేపల కథను చెప్పండి.
3) 'మేకపిల్ల-తోడేలు' కథను సొంత మాటల్లో చెప్పండి.

## II. తెలుసుకోండి-నేర్చుకోండి.

**అర్థాలు :-**

ముదురుట = ఎక్కువగుట; నూతికడకు = బావి వద్దకు; సుంత = కొంచెము, కొంత;
చెంత = దగ్గరలోనున్న; తాటికమ్మ = తాటియాకు; చెలులు = స్నేహితులు.
చేద = నీళ్ళు చేదుటకు ఉపయోగించు పాత్ర;

## III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) సరియైన సమాధానం గుర్తించి ఉదాహరణలో చూసిన విధంగా 'నలుపు/నీలం' చేయండి.

**ఉదా : కలిసిమెలిసి చిన్న పిల్లలు చేయదగినవి ____________** జవాబు : ● ② ③ ④

1) ఆటలు ఆడుట 2) తగవులాటలు 3) దెబ్బలాటలు 4) పెనగులాడు

**1. నూతికడకు వచ్చినది? ____________** జవాబు : ① ② ③ ④

1) ఈతకు 2) నీరు త్రాగుటకు 3) రాళ్ళు వేయుటకు 4) ఆటలు ఆడుటకు

**2. బాలుడు తెచ్చిన ఆకు.** జవాబు: ① ② ③ ④

1) మామిడి 2) ఈత ఆకు 3) అరటి ఆకు 4) తాటి ఆకు

**3. బాలుడు దాహమును తీర్చినది?** జవాబు: ① ② ③ ④

1) పక్షులకు 2) చెలులకు 3) ఆవులకు 4) మేకలకు

### ఆ) ఒక్కొక్క వాక్యంలో సమాధానములు రాయండి.

1) చిన్న పిల్లలు ఏమి చేయుచుండిరి ?
2) పిల్లల గొంతులు ఎందుకు ఎండిపోయెను ?
3) పిల్లలు నీరు త్రాగుటకు ఎక్కడికి వెళ్ళిరి ?
4) ఈ పాఠం నుండి నేర్చుకొనిన నీతి ఏమి ?



### ఇ) మూడు, నాలుగు వాక్యాలలో సమాధానములు రాయండి.

1) పిల్లలు నూతి వద్దకు వచ్చి చేరుటకు కారణమేమి ?
2) బాలుడు చేదను ఏవిధంగా తయారు చేసెను ?
3) బాలుడు స్నేహితుల దాహము ఎట్లు తీర్చెను ?
4) 'ఉపాయము ఉంటే ఊళ్ళేలొచ్చు'' అను నీతిని తెల్పు కథను రాయండి.

84

ఈ) ఖాళీలను పూరించండి.

1) ______________ చిన్నపిల్లలు ఆడుచుండిరి ______________

2) ______________ వేడి ముదరగా. ఎండె వారి ______________

3) ______________ ఉంటే ఊళ్ళేలొచ్చు!



IV. భాషను తెలుసుకుందాం.

అ) కిందపదాలను సొంతవాక్యాలలో ఉపయోగించండి.

1) కలయచూచు 2) మెదడుకు పదును పెట్టు

ఆ) గీతగీసిన పదాలు ఏ భాషా భాగాలో రాయండి.

1) చిన్నపిల్లలు ఆటలు ఆడుచుండిరి.
2) ఎండవేడి ముదరగా పిల్లల గొంతులు ఎండెను.
3) వారు నీరు తాగుటకు నూతి వద్దకు వచ్చిరి.


JN7TS2

ఇ) కుండలీ కరణములలో అడిగిన విధంగా కాలాన్ని మార్చి రాయండి.

1) బాలుడొకడు తలకు చుట్టుకొన్న గుడ్డను తాడులాగ చేసెను. (వర్తమానకాలము)
2) పిల్లలు చేదకొరకు నూతి చుట్టుపక్కల చూచుచున్నారు. (భూతకాలము)
3) ఒక పిల్లవాడు తాటికమ్మతో చేదను చేసి చూపెను. (భవిష్యత్‌కాలము)

V. సృజనాత్మకత

1) "ఉపాయం" గేయ భావాన్ని సొంత మాటలలో చెప్పండి, రాయండి.



85

# 19. పొడుపు కథలు

**వేణు** : బామ్మా! కథలు చెప్పవా! నువ్వు కథలు చెపితేగానీ నిద్రరాదు.

**బామ్మ** : వేణూ రోజూ కథలు చెబుతూనే ఉన్నాగా. కొన్ని పొడుపు కథలు చెప్తాను వాటిని నువ్వూ, రమణి విప్పండి.

**రమణి** : మాకేం వస్తుంది బామ్మా!

**బామ్మా** : అలా కాదు. మీరు ఆలోచిస్తే పొడుపు కథల్ని విప్పగలుగుతారు. దాని వలన మీ మేధాశక్తి పెరుగుతుంది. ముందు ఆలోచించండి. తెలియకపోతే చిత్రంలో ఆధారాలున్నాయి వెదకండి. ప్రయత్నిస్తే మీరు కూడా సొంతంగా పొడుపు కథలు చెప్పగలుగుతారు.

**రమణి, వేణు** : సరే బామ్మా!

**బామ్మ** : సిద్ధమేనా! వినండి.
ఉదయం తరుగుతూ పోతుంది.
సాయంత్రం పెరుగుతూ పోతుంది.
హఠాత్తుగా మాయమవుతుంది. ఏమిటది?

**వేణు** : ఏంటబ్బా? ఆ.... తెలిసింది ______ కదూ.

**బామ్మ** : భలే చెప్పావురా! ఈసారి రమణీ నువ్వు చెప్పాలి.
నీటిలో ఉంటాను.
కనులు మూయకనే నిద్రపోతాను.
ఎవరిని? నేనెవరిని?



**రమణి** : ______ , బామ్మా!

**బామ్మ** : ఈసారి మీరడగండి. నేను విప్పుతాను.

**వేణు** : ఆకాశాన తిరుగు తాను - పక్షిని కాదు.
పెద్ద మోతతో పయనిస్తాను - మేఘాన్ని కాదు.
మీరు కోరితే దేశాలు తిప్పుతాను. ఎవరిని?

బామ్మ : [ ] కదూ!



రమణి : బామ్మా! ఈసారి నేనడుగుతాను.

ఎర్రగా ఉంటాను.

వీధి చివర ఉంటాను.

ఎప్పుడూ నోరు తెరుచుకునే ఉంటాను.

ఎవరినీ? నేనెవరినీ?

బామ్మ : అదే కదరా! [ ]

ఇదిగో మీరు ఆవలించడం మొదలు పెట్టారు. ఇంక నిద్ర పోండి. రేపు మళ్ళీ ఇంకోటి ఏదైనా చెప్పుకుందాం.

వేణు, రమణి : సరే బామ్మా! శుభరాత్రి.



CMYK

**I. ఆలోచించండి–చెప్పండి–రాయండి.**

**అ) ఒక్కొక్క వాక్యంలో సమాధానం చెప్పండి.**

1) పొడుపు కథలు పాఠంలో ఎంత మంది ఉన్నారు ? వాళ్ళెవరు ?
2) పొడుపు కథల వల్ల ప్రయోజనమేమి ?

**II. భాషను తెలుసుకుందాం.**

**అ) వ్యతిరేక పదాలు రాయండి.**

1) ఉదయం x ____________ 2) నిద్రించుట x ____________
3) ప్రశ్న x ____________ 4) పెద్ద x ____________
5) మొదలు x ____________ 6) కాదు x ____________

**ఆ) పర్యాయ పదాలు రాయండి.**

1) బొమ్మ = ____________ 2) మేఘము = ____________
3) కన్ను = ____________ 4) చేప = ____________

**ఇ) తగిన విరామ చిహ్నాలతో వాక్యాల్ని మరలా రాయండి.**


1) నేనెవరిని
2) మీరు బాగా ఆలోచించి చెప్పండి
3) సరే బామ్మా
4) నేను కొన్ని పొడుపు కథలు చెబుతాను




**III. సృజనాత్మకత**

**బొమ్మలను చూసి వాటికి తగిన పొడుపు కథ రాయండి.**


ఉదా :



చిలుకగాని చిలుక
పచ్చగా ఉంటాను
ఎగురుతాను కానీ
చిలుకను కాను.



ఒళ్ళంతా కళ్ళు
........................
........................
........................



రెక్కలున్నాయి.
........................
........................
........................



CMYK

# इयत्ता १ ली ते ८ वी साठीची पाठ्यपुस्तक मंडळाची वैशिष्ट्यपूर्ण पुस्तके

- मुलांसाठीच्या संस्कार कथा
- बालगीते
- उपयुक्त असा मराठी भाषा शब्दार्थ संग्रह
- सर्वांच्या संग्रही असावी अशी पुस्तके
- स्फूर्तीगीत
- गीतमंजुषा
- निवडक कवी, लेखक यांच्या कथांनी युक्त पुस्तक

























**पुस्तक मागणीसाठी www.ebalbharati.in, www.balbharati.in संकेतस्थळावर भेट द्या.**

***साहित्य पाठ्यपुस्तक मंडळाच्या विभागीय भांडारांमध्ये विक्रीसाठी उपलब्ध आहे.***

ebalbharati

विभागीय भांडारे संपर्क क्रमांक : पुणे - ☎ २५६५९४६५, कोल्हापूर- ☎ २४६८५७६, मुंबई (गोरेगाव) - ☎ २८७७१८४२, पनवेल - ☎ २७४६२६४६५, नाशिक - ☎ २३९१५११, औरंगाबाद - ☎ २३३२१७१, नागपूर - ☎ २५४७७१६/२५२३०७८, लातूर - ☎ २२०९३०, अमरावती - ☎ २५३०९६५



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

बालभारती इयत्ता ४ थी (तेलुगु माध्यम)

₹39.00